వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల
ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ
బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ
ఒత్తులు..365
ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 శంకోట
Speed Post and APSRTC
DOOR DELIVERY....48 to
72 hours లో

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 44 విశాఖపట్నం, 20 నవంబరు 2022 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

పరుగు ఎప్పుడు అవసరమో అప్పుడే మొదలు పెట్టాలి : అమర్‌నాథ్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పరుగు ఎప్పుడు అవసరమో అప్పుడే మొదలు పెట్టాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. వైజాగ్ రన్నర్స్ సొసైటి ఆధ్వర్యంలో డిసెంబర్ 18వ తేదీన స్థానిక బీచ్ రోడ్ లో సంధ్య మెరన్స్ వైజాగ్ మార్థాన్ కార్యక్రమానికి సంబంధించిన టీషర్ట్ ఆవిష్కరణ కార్యక్రమం నోవాటెల్ హోటల్ లో శనివారం జరిగింది. ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ విశాఖనగరం ప్రపంచ శ్రేణి నగరాలతో పోటీపడుతోంది ఇటువంటి ప్రాంతంలో మారథాన్ నిర్వహించడం ముదావహమని ఆయన అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ మారథాన్ లో పాల్గొనే వారికి ఆరోగ్యంతో పాటు విశాఖ అందాలను చూసే అవకాశం కూడా కలుగుతుందని అన్నారు. కోవిడ్ వచ్చిన తర్వాత ఆరోగ్య పరిరక్షణకు అందరూ ప్రాధాన్యత రిస్తున్నారని అమర్నాథ్ చెప్పారు. ఇమ్యూనిటీని పెంచుకోవడంతో పాటు, బాడీ ఫిట్నెస్ కు వ్యాయామం ఎంతో అవసరమని, ఇటువంటి మారథాన్ లు ఇందుకు ఎంతగానో ఉపకరిస్తాయని ఆయన చెప్పారు. మారథాన్ లో గెలుపే లక్ష్యం కాకూడదని, ఈ పరుగులో పాల్గొన్న వారందరూ పరిచయాలు పెంచుకొని ఒకే కుటుంబంలా మెలగాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు. మారథాన్ లో స్థానికులను ఎక్కువగా ప్రోత్సహించాలని నిర్వాహకులను ఆయన కోరారు. ఫార్ములా వన్ రేసులు కేవలం హైదరాబాద్ కి పరిమితం కాకూడదని, విశాఖ నగరం కూడా ఇందుకు సిద్ధంగా ఉండాలని మంత్రి అమర్నాథ్ సూచించారు.

వైజాగ్ రన్నర్స్ సొసైటీ ప్రెసిడెంట్ బాలకృష్ణ రాయ్ మాట్లాడుతూ విశాఖలో 21కి, 10కి 5కి, 3కి రన్ లను నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. డిసెంబర్ 18న పార్క్ హొటల్ జంక్షన్ దగ్గర నుంచి ప్రారంభమయ్యే ఈ మారథాన్ ఆక్వెరియం రోప్ వే మీదుగా రాడిసన్ హొటల్ వరకు వెళ్లి అక్కడ నుంచి వి.ఎం.ఆర్.డి.ఏ పార్కు వద్ద ముగుస్తుందని ఆయన పేర్కొన్నారు.

(మిగతా 2లో)

రైల్వే ఉద్యోగులకు శుభవార్త

వేతన పెంపుదలకు ఆమోదం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఈస్ట్ కోస్ట్ రైల్వే జనరల్ మేనేజర్ ఆర్.ఎన్.సుంకర్ ఈరోజు విలేకరుల సమావేశంలో మీడియాతో మాట్లాడుతూ భారతీయ రైల్వే సూపర్‌వైజరీ కేడర్‌ల వేతన నిర్మాణాల అప్‌గ్రేడేషన్‌కు సంబంధించి భారతీయ రైల్వే విధాన నిర్ణయం గురించి వివరించారు. భారతీయ రైల్వే నిర్ణయం వల్ల ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలో పనిచేస్తున్న 3521 మంది సూపర్‌వైజర్లు అప్‌గ్రేడేషన్ ప్రయోజనం పొందుతారని జనరల్ మేనేజర్ తెలిపారు.

గౌరవనీయులైన రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ భారతీయ రైల్వే యొక్క సూపర్‌వైజరీ కేడర్‌ల వేతన నిర్మాణాలను అప్‌గ్రేడ్ చేయడం గురించి ప్రకటించారు. భారతీయ రైల్వేలో పెద్ద సంఖ్యలో సూపర్‌వైజర్ల డిమాండ్ ఇది చాలా కాలంగా పెండింగ్‌లో ఉంది. భారతీయ రైల్వేలపై సూపర్‌వైజర్ల నైతిక స్థైర్యాన్ని పెంచడానికి ఇది ఒక ముఖ్యమైన దశ. ఇది భారతీయ రైల్వేలో దాదాపు 80000 మంది సూపర్‌వైజర్లకు ప్రయోజనం చేకూరుస్తుంది.భారతీయ రైల్వేలు బహుళ-విభాగాలు మరియు బహుళ విభాగాల సంస్థ. దేశంలోని పొడవు మరియు వెడల్పులో విస్తరించి ఉన్న మొత్తం రైల్వే నెట్‌వర్క్‌కు సరైన అవుట్‌పుట్ కోసం ఈ అన్ని విభాగాల సహకారం చాలా ముఖ్యమైనది. ఈ విభాగాలలో, వివిధ విభాగాల సూపర్‌వైజరీ కేడర్‌లు అత్యంత ముఖ్యమైనవి మరియు వెన్ను ఎముకగా పరిగణించబడుతున్నాయి, భారతీయ రైల్వేలు సజావుగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తాయి, తద్వారా మొత్తం రైల్వే వ్యవస్థ యొక్క భద్రతను నిర్ధారిస్తుంది.

గ్రూప్ 'C'లో లెవెల్-6 (PB-2/గ్రేడ్ పే-4200) గ్రేడ్‌లో నేరుగా రిక్రూట్ అయిన వారికి

(మిగతా 2లో)

యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ నగరంలో యుద్ధ ప్రాతిపదికన ముఖ్యమైన చోట్ల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులను ఆదేశించారు. రానున్న మార్గశిర, ధనుర్మాసం నేపథ్యంలో పారిశుధ్యంతో సహా అన్ని సౌకర్యాల విషయంలో ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఆమె మండుటెండలో జివిఎంసి ప్రధాన కార్యాలయం నుంచి కనకమహాలక్ష్మి ఆలయం వరకు సుమారు 3కి.మీ మేర నడుచుకుంటూ వెళ్లి పలు ప్రాంతాల్ని సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. జివిఎంసి కార్యాలయం నుండి ఓల్డ్ పోస్టాఫీస్ వరకు పాత్‌హోల్స్‌ను పూడ్చాలన్నారు. నెల్లూరు మెన్ నుంచి ఎల్‌జిసి కార్యాలయం వరకు, అలాగే రోగులకు ఇబ్బందుల్లేకుండా కేజీహెచ్ డౌన్, ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద గురజాడ విగ్రహం నుంచి గురుద్వారా వెళ్లే రోడ్డులో పాడైన చోట్ల తక్షణమే రోడ్లను మరమ్మతు చేయించాలని ఆదేశించారు. రోడ్లను ఆక్రమిస్తే ఊరుకునేది లేదని, అలా అని చిరువ్యాపారుల పొట్టగొట్టేలా సిబ్బంది ప్రతాపం చూపించొద్దన్నారు. వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకు వివిధ ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, సీఎం జగన్ సారధ్యంలో విశాఖ ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా చూడాలని ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, పారిశుధ్య విభాగాల అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, పట్టణ ప్రణాళికాధికారి సురేష్, అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావు, జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కె.సన్నిల్లి శాస్త్రి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, ఏఎంఓహెచ్ డాక్టర్ ఎన్. కిషోర్, కార్యనిర్వాహణ ఇంజినీరు, ఉప కార్యనిర్వాహణ ఇంజినీరు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి అభివృద్ధి నిధుల మళ్లింపుపై ఆక్షేపణ

పాడేరు, (విశాఖ సమాచారమ్): కేంద్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధికి 4 ఏళ్లలో రూ 9.906 వేల కోట్ల రూపాయల ఇచ్చిన నిధులు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం నవరత్నాలుకి మళ్లించి ఎస్సి లను మోసం చేసిందని బీజేపీ ఎస్సి మోర్చా అరకు జిల్లా ఇంచార్జ్ రవికుమార్ పెనుమాక ఆరోపించారు,

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రాజవొమంగి మండలం ,జడ్డంగి, గంగవరం మండలం ఏటపల్లి గ్రామంలో బీజేపీ ఎస్సి మోర్చా బస్తీ సంపర్క అభియాన్ కార్యక్రమం అంబెద్కర్ కాలనీ లో ఏర్పాటు సమావేశంలో గ్రామస్తులు కు కేంద్ర ప్రభుత్వ పథకాలు తో కూడిన కరపత్రాలు ఇచ్చి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి స్వప్న కుమారి మాట్లాడుతూ కేంద్రం లో నరేంద్ర మోడీ ఎస్సి ఎస్టీ లకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు అని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు, అరకు జిల్లా ఎస్సి మోర్చా ఇంచార్జ్ రవికుమార్ పెనుమాక మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో అవినీతి పాలన సాగుతోందని అని ఇసుక మాఫియా, మద్యం మాఫియా తో లక్షల రూపాయల ఎమ్మెల్యేలు ఎంపీలు అండతో రాష్ట్రంలో వైసీపీ భజానకు డబ్బులు వెళుతున్నాయి అని రవికుమార్ ఆరోపించారు,కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న ఉచిత విద్యుత్తు ,అంగన్వాడీ కేంద్రంలో ఇస్తున్న ప్రతీ రూపాయలు కేంద్రం నుంచి ఇస్తున్నారు అని ఇప్పటి వరకు ఎస్సి ల అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం 9.905 వేల కోట్ల రూపాయలు కేంద్రం 4 ఏళ్ల లో ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సి ల అభివృద్ధి కి ఒక్క రూపాయకూడా అభివృద్ధి కి ఖర్చు చెయ్యలేదు అని అన్నారు, రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ కూడా లేదని వైసీపీ జగన్మోహన్ రెడ్డి పవరత్నాలకు అభివృద్ధి నిధులు మళ్లించి ఎస్సి ఎస్టీ లని మోసం చేస్తున్నారని రవికుమార్ పెనుమాక రాష్ట్ర ప్రభుత్వాన్నీ దుయ్యబట్టారు రాబోయే రోజుల్లో బీజేపీ జనసేన అధికారంలోకి రావడం ఖాయమని అయన అన్నారు, ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి యామగిరి అర్జున్,మండల బీజేపీ అధ్యక్షుడు సూరిబాబు గ్రామస్తులు , యువకులు మహిళలు వృద్ధులు తదితరులు పాల్గొన్నారు

నాడు- నేడు పనులతో సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు మహర్దశ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నాడు-నేడు పనులతో సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు, గురుకుల పాఠశాలకు మహర్దశ వస్తోందని, నాణ్యమైన మెను, ఇంగ్లీష్ మీడియం విద్య తో విద్యా వ్యవస్థలో దేశ చరిత్రలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచి సంస్కరణలు తెచ్చి అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. శనివారం ఉదయం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్.సి కార్పొరేషన్ ద్వారా అందుతున్న అన్ని పథకాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా ఎస్సి ,ఎస్టీ మహిళలకు పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరాలని అన్నారు .

అనంతరం మంత్రి శ్రీ కృష్ణాపురంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలను అధికారులతో కలిసి తనిఖీ నిర్వహించారు. ముందుగా పాఠశాల NCC విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించి, పాఠశాల ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ,పాఠశాలను సందర్శించారు . ఉపాధ్యాయులు , విద్యార్థులతో అన్ని విషయాలు మాట్లాడి , విద్యా ప్రమాణాలు యొక్క స్థాయిని మెరుగుపరచాలని అన్నారు . తదుపరి స్కూలు విద్యార్థులు గీసిన అర్ధ గ్యారీ ని సందర్శించి, విద్యార్థులు గీసిన బొమ్మలను చూసి ఆనందం వ్యక్తం చేశారు . గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జరిగిన ఎగ్జిబిషన్ తిలకించి, సంతృప్తిని వ్యక్తపరిచారు .అనంతరం విద్యార్థులతో పాటు కలిసి భోజనము చేసి భోజనము యొక్క రుచి, నాణ్యత, పరిసరాలు చూసి ఆనందం వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో రెల్లి కార్పొరేషన్ చైర్మన్ వడ్డాది మధుసూదనరావు ,యస్.సి కార్పోరేషన్ జనరల్ మేనేజరు సునీల్ రాజ్ కుమార్, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరక్టర్ రమణమూర్తి ,సాంఘిక సంక్షేమ శాఖ విశాఖపట్నం,అనకాపల్లి జిల్లాల సమన్వయకర్త సంభాన రూపవతి , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్సు ,మానిటరింగ్

(మిగతా 2లో)

ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టండి

అరిలోవ, (విశాఖ సమాచారమ్): ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్ ఏ రాజా బాబు పేర్కొన్నారు. శనివారం ఆయన జోన్-2 పరిధిలోని అరిలోవ, పాతినమల్లయ్య పాలెం, కొమ్మాది, మారికవలస తదితర ప్రాంతాలలో నిర్మిస్తున్న కొన్ని బిల్డింగ్ లను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టాలని, ప్లానుకు విరుద్ధంగా నిర్మిస్తున్న బిల్డింగులను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్లానులు మంజూరు చేసేటప్పుడు స్థలానికి వెళ్లి అయా ప్రాంతాలను పరిశీలించిన తరువాత అన్ని సక్రమంగా వుంటే ప్లాను ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అరిలోవలో కాంచి హాస్పిటల్, క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ హాస్పిటల్, పోతులమల్లయ్య పాలెంలో సాయిప్రియ గార్డెన్స్ లో వైశాఖి డెవలప్మెంట్ బిల్డర్స్ ప్లాన్స్ ప్రకారం నిర్మిస్తున్నదీ లేనిదీ పరిశీలించారు. కొమ్మాదిలో ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్ యొక్క లే-అవుట్ ఫైనల్ అనుమతి కోసం వచ్చినందున ఆ ప్రాంతాన్ని సందర్శించి వాటి వివరాలు అధికారులను అడిగితెలుసుకున్నారు. మారికవలసలో వైఎస్ఆర్ కాలనీలో

(మిగతా 2లో)

స్టీల్ ప్లాంట్లో అగ్ని ప్రమాదం

రూ. 50లక్షలకు పైగా ఆస్తినష్టం అధికారులు వెల్లడి

గాజువాక, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉక్కు లో శనివారం ఉదయం సమయంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సింటర్ ప్లాంట్కు వెళ్లే కన్వేయర్ బెల్ట్ (37/ఏ) వద్ద కోక్ డస్ట్ను ఇగ్నిషన్ను పాట్ పెరగడం వల్లే ప్రమాదం జరిగినట్లు తెలిసింది. అగ్నిపాక మరియు ఉన్నతాధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు మెటీరియల్ హ్యాండ్లింగ్ ప్లాంట్ (ఆర్ఎంహెచ్పి) వద్ద కన్వేయర్ బెల్ట్ దగ్ధమవడంతో కనీసం రూ. 50లక్షల ఆస్తినష్టమై ఉంటుందని అధికారులు చెప్పినట్లు సమాచారం. ఒక్క స్టీల్

(మిగతా 2లో)

హరే కృష్ణ ద్వారా దీపోత్సవ మాసం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): లక్ష దీపోత్సవం 19 వ తేదీ నవంబర్ 2022 నుంచి 23 నవంబర్ 2022 వరకు 5 రోజుల పాటు సాయంత్రం 6 గంటలకు ప్రారంభం . వైకుంఠం మందిర నిర్మాణ ప్రదేశం , ఆర్ టీ ఓ ఆఫీస్ రోడ్ , గంభీరం , ఆనందపురం. హరే కృష్ణ మూవ్మెంట్ విశాఖపట్నం వారు ఈ సంవత్సరం విస్తారముగా విశాఖపట్నం మహానగరంలో 5 రోజులు పాటు వైకుంఠం మందిర నిర్మాణ ప్రదేశములో అంగరంగ వైభోగముగా నిర్వహించదలసినారు. హరే కృష్ణ మూవ్మెంట్ ప్రతి సంవత్సరము లాగా ఈ సంవత్సరం దీపోత్సవం ను 26 వతేది అక్టోబర్ నుంచి 23 నవంబర్ వరకు ఎండాడ లో శ్రీ శ్రీ నిత్యాయి గౌరగ మందిరములో అంగరంగ వైభోగముగా నిర్వహించడం జరుగుతుంది.

లక్ష దీపోత్సవం ప్రాముఖ్యతలు :

1.ఆకాశదీపం, 2.అఖండ దీపం, 3.తొలి దీపం, 4.భక్తుల చే లక్ష దీపోత్సవం. 5 రోజులు నిర్వహించు కార్యక్రమాలు . సాయంత్రం 6.00 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు. సాయంత్రం 6.30 నిముషములకు తులసి ఆహారతి సాయంత్రం 6.45 నిముషములకు ఆకాశ దీపం, రాత్రి 7.00 గంటలకు తొలిదీపం మరియు ఆఖండ దీపం , రాత్రి 7.30 నిముషములకు దామోదర హారతి మరియు లక్ష దీపోత్సవం భక్తుల చే 8 గంటలకు ప్రసాద వితరణ.

ఈ కార్యక్రమాలు హరే కృష్ణ మూవ్మెంట్ ప్రెసిడెంట్ డాక్టర్ సిద్ధించిన భక్తదాస గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నాయి.

ఈ మంచి అవకాశమును భక్తు ఉపయోగించు కొనగలరని శ్రీ యదురాజా దాస సభ్యులు హరే కృష్ణ మూవ్మెంట్ ఈ పత్రిక సమావేశములో తెలియపరిచారు .

కార్తీక మాసములో శ్రీకృష్ణభగవానుని ఆరాధన: వైదిక చంద్ర మానములో కార్తీక మాసము అత్యంత పవిత్రమైనది. సాధారణంగా అ0గ్ల కాలమాన ప్రకా0 అక్టోబర్ లేదా నవ0బర్ మాసాలలో కార్తీక మాసం వస్తు0ది.

శ్రీ కృష్ణుడు ఈ విధంగా చెప్పాను "అన్ని మొక్కలలో పవిత్ర తులసి మొక్క అ0టే నాకు చాలా ప్రియమైనది. అన్ని నెలల్లో కార్తీక మాసము ప్రియమైనది, తీర్థ స్థలాల్లో ద్వారకా మిక్కిలి ప్రియమైనది,

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

వీడుగు ఎప్పుడు అవసరమో అప్పుడే మొదలు పెట్టాలి : అమీర్‌నాథ్

మారథాన్ జరిగే ప్రాంతంలో ప్రతి రెండు కిలోమీటర్లకు ఒక వైద్య శిబిరాన్ని అందుబాటులో ఉంచనున్నట్టు ఆయన తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి టీ షర్టు, మెడల్స్, అల్పాహారం అందించనున్నామని బాలకృష్ణ చెప్పారు. కార్యక్రమంలో సంధ్యా మెరైన్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆనంద్, వైజాగ్ రన్నర్స్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస్, హాస్పిటాలిటీ పార్టనర్ లక్ష్మి శ్రీధర్, సెవెన్ హిల్స్ హాస్పిటల్ సీఈఓ ఎస్కే బోస్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగులకు శుభవార్త

ప్రమోషనల్ ఛానెలల సంతృప్తత కారణంగా భారతీయ రైల్వే యొక్క సూపర్‌వైజర్ కేడర్‌లు తీవ్ర స్తబ్దతతో కొట్టుమిట్టాడుతున్నాయి. భారతీయ రైల్వేలు సాంకేతికత అప్‌గ్రేడేషన్ ప్రక్రియలో ఉన్నందున మరియు నాణ్యమైన మానవశక్తిని ఆకర్షించడానికి పరివర్తన అతుకులు లేకుండా ఉండేలా చూసుకోవడం కోసం, ప్రస్తుతం లేని తగినంత ప్రమోషన్‌ల మార్గాన్ని నిర్దారించాలి.

ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని, భారతీయ రైల్వే యొక్క సూపర్‌వైజర్ కేడర్‌ల కెరీర్ పురోగతిని నిర్ధారించడానికి మరియు సూపర్‌వైజర్ కేడర్‌లకు నాణ్యమైన మానవశక్తిని ఆకర్షించడానికి, ఈ సమస్యను భారతీయ రైల్వే సమగ్రంగా పరిశీలించింది మరియు (50%) సూపర్‌వైజర్ కేడర్‌లను స్థాయి-7 నుండి అప్‌గ్రేడ్ చేయాలని ప్రతిపాదించింది. (PB-2/GP 4600) నుండి లెవల్-8 (PB-2/GP-4800) మరియు లెవెల్-8 (PB-2/GP-4800)లోని ఈ పోస్టులను లెవెల్-9 (PB-2/GP)కి అప్‌గ్రేడ్ చేయడం -5400) స్థాయి-8 (PB-2/GP-4800)లో 4 సంవత్సరాల సేవ తర్వాత నాన్-పంక్షనల్ ప్రాతిపదికన భారతీయ రైల్వేలు ప్రకటించింది.

నాడు- నేడు పేరులతో సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు మహర్దశ

కమిటీ మెంబర్ మల్లేశ్వరరావు .స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ T. మేరీ భ్లోరిన్స్, ఉపాధ్యాయ సిబ్బంది ,పాఠశాల తల్లిదండ్రుల కమిటీ వైస్మన్ , సెక్రెటరీ తదితరులు పాల్గొన్నారు.

ప్లాన్ ప్రకారమే నిర్మాణాలు చేపట్టండి

అపార్ట్మెంట్ నిర్మించుటకు పెట్టుకున్న దరఖాస్తు ఆదారంగా ఆ ప్రాంతాన్ని సందర్శించి స్థలాన్ని పరిశీలించారు. అలాగే దాని ప్రక్కనే పున్న పవన మిత్ర అపార్ట్మెంట్ ను కూడా పరిశీలించారు. ఆక్యుపన్సీ సర్టిఫికెట్ కోసం ఆమోదకు వచ్చిన ప్లాన్లు చాల జాగ్రత్తగా పరిశీలించి భవనాలు నిర్మాణం జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.

ఈ పర్యటనలో పట్టణ ప్రణాళికాధికారి సురేష్, డిసిపి పద్మజ, ఎసిపి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్లో అగ్ని ప్రమాదం

ప్లాంట్లోని అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటల్ని ఆదుపులోకి తెచ్చే ప్రయత్నం చేశారు. వాస్తవానికి ఆ ప్రాంతంలో కార్మిక సంచారం ఉండదు. రెండు, మూడు రోజులుగా ఆ ప్రాంతంలో పని జరగలేదు. శుభ్రం చేయడంలో కూడా కాస్త నిర్లక్ష్యం వహించడంతో ప్రమాదం జరిగిందని తెలుస్తుంది.

హరే కృష్ణ ద్వారా దీపోత్సవ మాసం

మరియు అన్ని రోజులలో ఏకాదశి మిక్కిలి ప్రియమైనది" (పద్మపురాణము, ఉత్తరకా0డ 112.3) ఏవిధ0గా అన్ని యుగాలలో సత్యయుగము ఉన్నతమైనదో, శాస్త్రాలన్ని0ట వేదాలు ఉత్తమమైనవో, నదులన్ని0ట గo గానది ఉత్తమమైనదో, అదేవిధ0గా మాసాలన్ని0టిలో కార్తిక మాసము ఉత్తమమైనది మరియు శ్రీ కృష్ణునికి ప్రీతికరమైనది. (స్క0ధ పురాణము)

అన్ని పుణ్యనదులలో స్నానము చేయుట మరియు సంపదను దానము చేయుట వల్ల వచ్చే ఫలము కo టే కార్తిక వ్రతము చేయుట వల్ల కలిగే ఫలితము కోటి రెట్లు ఎక్కువ.

కార్తీక మాసానికి మరో పేరు దామోదరమాస0. దామోదర అనునది శ్రీకృష్ణుని మరొక నామము. దాము అo టే తాడు, మరియు ఉదర అo టే పొట్ట. 5000 సo వత్సరాల క్రిత0 అల్లరి చేస్తూ, వెన్నను దొo గిలo చి కోతులకు పo చి పెడుతున్న బాలకృష్ణుడిని శిక్షించ తలచి యశోద మాత అతనిని ఒక చెక్కరోలుకి కట్టివేస్తు0ది. ఈ కట్టి వేసే లీలకు గొప్ప ప్రాధాన్యత ఉo ది. దేవాది దేవుడైన శ్రీకృష్ణుడిని సాధువులు మరియు సమస్త దేవతలు గొప్ప భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. గొప్ప యోగులు, సాధువులు కొన్ని వేల సo వత్సరాల కఠినమైన తపస్సు చేసినప్పటికి ఆయన దర్శన భాగ్య0 కలగదు. కాని అదే భగవ0తుడు యశోదమాత ప్రేమకు లo గిరిచాయి తనకు తానుగా తాడుతో కట్టి పడవేయటానికి అo గీకరిస్తాడు. ఈ విధ0గా తనను ఆకట్టుకోవాలo టే కేవల0 భక్తితో తప్ప జ్ఞానం మరియు తపస్యల వలన కుదరదని శ్రీకృష్ణుడు నిరూపిoచెను. ఈ (వ్రత్తాంతము) లీల కార్తిక మాసములో జరిగినది. దీనిని పురస్కరించుకొని శ్రీకృష్ణుని భక్తులు దామోదర లేక కార్తిక వ్రతాన్ని ఆచరించి శుద్ధమైన కృష్ణ ప్రేమను కోరుకుంటారు.

ఈ వ్రతము నియమాలు: ప్రతి రోజు శ్రీకృష్ణుని ఆలయాన్ని సందర్శించాలి. ప్రతి రోజు శ్రీకృష్ణునికి నెయ్యి దీపం అర్పించాలి. శ్రీ కృష్ణద్వైపాయన వ్యాసమహర్షి రచించిన పద్మ పురాణము లోని దామోదర అష్టకాన్ని ప్రతి రోజు పాడాలి. దానము చేయుట. తులసి దేవికి పూజ చేయుట మొదలైనవి. నెయ్యి దీపంతో శ్రీకృష్ణుని అరాధించుట కార్తీక మాసంలో అత్యంత ముఖ్యమైనది. శాస్త్రాలలో ఈ విధంగా చెప్పబడింది "అన్ని బహుమానాలలో, కృష్ణునికి నెయ్యి దీప బహుమానము కార్తీక మాసములో ఉత్తమమైనది. దీనికి సమానమైన బహుమానము మరొకటి లేదు."

"ఎవరైతే శ్రీహరి ఆలయంలో కార్తీక మాసంలో కొద్దిపాటైన దీపారాధన చేస్తారో అతను అనేక కల్పముల (ఒక కల్పము అనగా 1000 యుగాలు) పాప ఫలితము నుంచి విముక్తి పొందుతాడు. "

కార్తీక వ్రతాన్ని గురించి అన్ని పురాణాలలో విశిష్టంగా చెప్పబడింది. ఈ వైభవాన్ని గుర్తించి భక్తులందరూ భగవంతుని సంతృప్తి కొరకు మరియు కాళ్లకు (రేయస్సు) ఆశిస్తూ కార్తీక వ్రతాన్ని ఘనంగా ఆచరిస్తారు. ఇదే నెలలో గోవర్ధన పూజ, రాసలీల, దీపావళి మొదలగు అనేక ప్రాశస్త్యమైన శ్రీ కృష్ణ లీలలు జరిగినవి.

ప్రతి రోజు సాయంత్రం నెయ్యి దీపారాధన మరియు ఆత్మకు హత్తుకునే రీతిలో సంగీత వాయిద్యాలతో శ్రీ దామోదరష్టకము భజన కార్యక్రమము ఉంటుంది. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకొని భగవంతుని భక్తి పారవశ్యములో ఆనందించగలరని ఆశిస్తున్నాము.

పరిశ్రమల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పరిశ్రమల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడంలో మరింత జాగ్రత్తలు తీసుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఇండస్ట్రియల్ ఎక్స్ట్రీమ్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐఎస్ఐ అనుమతి పొందిన వాటినే వాడాలని, దానికి సంబంధించిన అవగాహన కొరకు బ్యూరో ఆఫ్ ఇండస్ట్రియల్ స్టాండర్డ్స్ ప్రతినిధి వివరిస్తారని చెప్పారు. అచ్చుతాపురం పారిశ్రామిక వాడలో అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేసి సిఎస్ఆర్ నిధులతో దాన్ని నిర్వహించాలని ఆదేశించారు. పరవాడ ఫార్మసిటీలో సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు ఆరు ఎకరాల భూమిని మంజూరు చేసినట్లు చెప్పారు. అచ్యుతాపురం ఎస్సీ కెడ్ కు బస్సులు నడపాలని ఆర్టీసీ ఆర్ఎం ను ఆదేశించారు. అంతకు ముందు ఆయన పెండింగ్ అప్లికేషన్స్ గురించి చర్చించారు 25 పరిశ్రమలకు 680 లక్షలు ఇన్సెంటివ్స్ ఇచ్చినట్లు డిఐసి జనరల్ మేనేజర్ శ్రీధర్ తెలిపారు. అచ్చుతాపురం అనకాపల్లి రోడ్డు అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈఎస్ఐ ఆసుపత్రి పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రతినిధి కృష్ణన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఐ ఎస్ ఐ ప్రమాణాల గూర్చి వివరించారు. ఐ ఎస్ ఐ స్టాండర్డ్ గురించి వినియోగదారులకు కూడా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, డిఆర్ఓ వెంకటరమణ, ఎమ్మెస్ఎంఇ డైరెక్టర్ నదియా, డిఆర్డిఎ పిడి లక్ష్మీదేవి, జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి, జిల్లా వ్యవసాయి అధికారి లీలావతి, డిప్యూటీ చీఫ్ ఇన్జినీర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ సురేష్, జిల్లా భూగర్భజల అధికారి శ్రీనివాస్, జిల్లా అగ్నిమాపక అధికారి లక్ష్మణ స్వామి, ఎంఎంఆర్పి మేనేజర్ సత్యనారాయణ, సంబంధిత మిగిలిన శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్ధాకలితో ఆంధ్రా కూలీలు : కొణతాల వెంకట్రావు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న వైసీపీ ప్రభుత్వంలో సామాన్య మధ్యతరగతి కుటుంబాలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు ఘాటుగా విమర్శించారు. బడుగు బలహీన వర్గాల కుటుంబాల్లో ఉన్న ఉన్నత విద్య అభ్యసించి ఉద్యోగ అవకాశాలు లేక కూలి పనులకు వెళ్లలేక అర్ధాకిలి అలమటిస్తున్నారని జగన్ రెడ్డి ఇచ్చిన హామీలకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఎంతో ఆశతో ఎన్నికలలో ఇచ్చిన హామీలను నమ్మి ఎన్నికల్లో జగన్ రెడ్డికి గుడ్డుగా మద్దతు ఇచ్చారని దాని మూలంగా సుమారు నాలుగు సంవత్సరాలుగా కావస్తున్న ఉద్యోగ ప్రకటనలకే పరిమితం అయిందని ఉద్యోగాలు ఇచ్చే పరిశ్రమలు గాని జాబ్ క్యాలెండర్ గాని రాలేదని స్కిల్ డెవలప్మెంట్ పేరుతో సెక్యూరిటీ ఉద్యోగాలకే ప్రభుత్వం పరిమితం చేస్తుందని ప్రభుత్వంలో ఉన్న రెండు లక్షల 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయడానికి జగన్ రెడ్డి ప్రభుత్వం ప్రయత్నం చేయకపోవడం నిరుద్యోగ యువతీ యువకులను నిరాశ పరుస్తుందని వెంకటరావు మండిపడ్డారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతీ యువకులకు 2000 రూపాయలు ఇచ్చారని దాన్ని జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేసింది. 98% హామీలు నెరవేర్చమని చెప్పిన జగన్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీ గురించి ఏం చెప్తారో సమాధానం చెప్పాలని వెంకటరావు డిమాండ్ చేశారు. ఈరోజు మార్కెట్లో నిత్యవసరం ధరలు అకాశాన్ని అంటాయని ఇసుక రేట్లు సామాన్యులకు అందుబాటులో లేకపోవడం వల్ల భవన నిర్మాణాలు చేసుకోలేకపోతున్నారని దీని మూలంగా పూర్తిస్థాయిలో 22 రకాల వృత్తి పని వారికి పనులు లేక దిక్కుతోచని స్థితిలో వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. వీటితోపాటు ఆర్టీసీ చార్జీలు,కరెంటు చార్జీలు,పెట్రోల్ డీజల్ ధరలు, గ్యాస్ ధరలు,ఇంటి పన్నులు, చెత్త పన్నులు,వేసి జగన్ రెడ్డి ప్రభుత్వం పిడించుకు తింటుందని అనకాపల్లి నియోజకవర్గంలో ఉన్న రైతాంగం పూర్తిగా కుదేలు అయిపోయి ఉన్నారని వరి చెరకు కాయగూరలు పంట పంటలు పండిస్తున్నారని వాటికి గిట్టుబాటు ధర రావడంలేదని వ్యవసాయ పెట్టుబడికి పెట్టిన మొత్తం కూడా నష్టపోతున్నారని ఉదాహరణకు చెరుకు పండించే రైతులకు బెల్లం ఉత్పత్తి చేస్తే మార్కెట్లో ధర కేజీ ? 25 నుంచి ? 30 లోపు ఉంటుందని అదే మార్కెట్లో పంచదార ధర 42 నుండి 50 రూపాయలు ఉంటుందని షుగర్ ఫ్యాక్టరీలకు చెరుకు సరఫరా చేద్దామంటే తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ మూతబడిందని తప్పనిసరి పరిస్థితుల్లో పండించిన పంటను బెల్లం తయారీ ఉత్పత్తి చేయవలసిన పరిస్థితి ఉండటం వల్ల పెట్టుబడులు రాకపోవడంతో తెచ్చిన అప్పులు తీర్చలేక ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారని ముఖ్యంగా కౌలు రైతులు పరిస్థితి దయనీయంగా ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ధరల స్థిరీకరణ నిధులు జగన్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని వెంకటరావు డిమాండ్ చేశారు.

విజయవంతంగా మంగళగిరి తెదేపా సమావేశం

గాజువాక, (విశాఖ సమాచారమ్): తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏలువుమేరకు శనివారం మంగళగిరిలో జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు నిర్వహించారు. ఈ సమావేశానికి మన రాష్ట్రం నలుమూలల నుండి మాజి తెలుగుదేశం మంత్రులు మాజి తెలుగుదేశం ఎమ్మెల్యేలు, మాజి కార్పొరేటర్లు , ప్రస్తుత తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు జిల్లాల వారి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఇందులో భాగంగా జిల్లా నుంచి బందారు సత్యనారాయణ , విశాఖ జిల్లా పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజి గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు , ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ, గణబాబు మరియు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ,స్థానిక కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ సభ్యులు మరియు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రస్థాయి తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడంతో రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నట్లు తెలియపరిచారు. పార్టీ అంతర్గత విషయాలపై , రానున్న ఎలక్షన్ లో విజయ పతాకం ఎగరేసేందుకు ఏ విధంగా ముందుకే వెళ్లాలో అన్న అంశాలపై క్షుణ్ణంగా చర్చించినట్లు తెలియపరిచారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు 87 వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ బోండా జగన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ మాజి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేసినటువంటి రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం విజయవంతమైందని తెలియపరిచారు. రానున్న ఎన్నికల్లో ఎదుర్కొనేందుకు ఏ విధంగా ముందుకు వెళ్లాలో అనే అంశంపై చర్చించినట్లు తెలిపరిచారు. తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్త క్రమించి వైయస్సార్ సిపి పార్టీని ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు.

సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం పెరగాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల వినియోగం పట్ల ప్రజలలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా ఏ మల్లికార్జున అన్నారు. శనివారం సాయంత్రం ఎమ్.వి.పి.కాలనీ రైతు బజార్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన "అవని ఆర్గానిక్ స్టోర్" ను జిల్లా జాయింట్ కలెక్టర్ కె యస్ విశ్వనాథన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ రకాల ఆర్గానిక్ ఉత్పత్తుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్గానిక్ మరియు సహజ పద్ధతుల్లో ఉత్పత్తులైన పప్పు దినుసులు, కూరగాయలు, గానుగ నూనెలు, శిరి ధాన్యాలు తదితరాలను గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీఇఒ, రైతు బజార్, ఆంధ్రప్రదేశ్ వారి ద్వారా మన మన్యం ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ వారికి ఈ స్టోర్ కేటాయించినట్లు తెలిపారు. ఆర్గానిక్ మరియు సహజ పద్ధతుల్లో ఉత్పత్తులైన పప్పు దినుసులు, కూరగాయలు, గానుగ నూనెలు, శిరి ధాన్యాలు క్రయిస్తారన్నారు. రైతు సాధికారిక సంస్థ ద్వారా శిక్షణ పొందినవారిని ప్రోత్సాహిండం జరుగుతుందన్నారు.

అనంతరం రైతు బజార్ లో ప్లాస్టిక్ నిషేధం పై రైతులతో మాట్లాడి వారు వినియోగిస్తున్న క్లాత్ కవర్లు ను పరిశీలించారు. అదే విధంగా వినియోగదారులతో ప్లాస్టిక్ నిషేధం పై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు.

ఆదివారం 20-11-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం శరదృతువు
కార్తీక మాసం

తిథి : బ. దశమి ఉ. 10.26
నక్షత్రం : ఉత్తర రా. 12.10
వర్జ్యం : ఉ. 06.35 ల 08.15

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

ఉమ్మడి సుజాత రాజ్ ఆధ్వర్యంలో ధూన్పీ లక్ష్మీబాయి జయంతి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం ఉదయం భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఉమ్మడి సుజాత రాజ్ ఆధ్వర్యంలో ధూన్పీ లక్ష్మీబాయి జయంతి కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి బిజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమ కుమారి, బిజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మహిళా మోర్చా ఇంచార్జ్ NVS దిలీప్ వర్మ, బిజేపీ విశాఖపట్నం తూర్పు నియోజకవర్గ కన్వినర్ SRLN మురళీమోహన్ రాజు, బిజేపీ జిల్లా RTI సెల్ కన్వినర్ DVNL అరుణ కుమారి, బిజేపీ జిల్లా కార్యదర్శి చప్పిడి లీలావతి, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు రమ్య రవి కుమార్, ఏలూరు ధర్మవతి, సెక్రెటరీ కళ్యాణి, లక్ష్మి, వసంత మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతిధులు ఏర పనిత రాణి లక్ష్మీబాయి గురించి మాట్లాడుతూ ఆమె జీవితం స్ఫూర్తిదాయకంగా ప్రతి మహిళ తయారవ్వాలని ఆ ధైర్య సాహసాలు ప్రతి మహిళ పునికి పుచ్చుకోవాలని, ధైర్యశాలిగా కుటుంబానికి, సమాజానికి ఆదర్శ మహిళగా తయారవ్వాలని ఆమె జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని చెప్పడం జరిగింది.

గడపగడపకు కార్యక్రమంలో గాజువాక ఎమ్మెల్యే తిప్పల

గాజువాక, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గాజువాక నియోజకవర్గ పరిధిలోని జీవీఎంసీ 68వ వార్డ్ పరిధిలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగి రెడ్డి మరియు గాజువాక వైఎస్సార్సీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి లు శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ప్రతి గడపగడపకు వెళ్లి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలవుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. ఇప్పటివరకు ప్రతి కుటుంబానికి అందిన సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేసి త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, గుడివాడ లతీష్, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లతో పాటు స్థానిక వైసీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత రేషన్ బియ్యం పంపిణీని పరిశీలించిన కలెక్టర్

విజయనగరం: రాజాం పరిధిలోని మల్లయ్యలేట రేషన్ దుకాణాల్లో జరిగిన ఉచిత రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సూర్యకుమారి పరిశీలించారు. రాజాం పర్యటన ముగించుకొని వస్తున్న క్రమంలో ఆమె రేషన్ దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి రేషన్ పంపిణీని పరిశీలించారు. ఈ క్రమంలో స్థానికులతో కలెక్టర్ మాట్లాడారు. స్థానిక పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఆమె వెంట డి.ఎస్.వో. మధుసూధన్ రావు, రాజాం మునిసిపల్ కమిషనర్ కృష్ణారావు, రాజాం తహశీల్దార్ విజయ భాస్కర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

ఆదివారం 20-11-2022

త్వమేవాహమ్

కన్నతల్లి కడుపులోంచి బయటపడి, తొలిసారి ఊపిరిని పీల్చిన క్షణంనుంచి, పుడమితల్లి కడుపులోకి చేరుకునేందుకు, ఆఖరిసారి ఊపిరిని విడిచిపెట్టడం దాకా సాగే ప్రస్థానం పేరే నేను నేనే.

ఈ నేను ప్రాణశక్తి అయిన "ఊపిరి" కి మరుపేరు. ఊపిరి ఉన్నంతదాకా నేను అనే భావన కొనసాగుతూనే ఉంటుంది.

జననమరణాల మధ్యకాలంలో సాగే జీవనస్రవంతిలో ఈ నేను ఎన్నెన్నో పోకడలు పోతుంది.

మరెన్నో విన్యాసాలూ చేస్తుంది.

ఈ నేను లోంచే, చినాదిలి అనే భావన పుడుతుంది.

ఈ నాది లోంచి 1. నా వాళ్ళు, 2. నా భార్య, 3. నా పిల్లలు, 4. నా కుటుంబం, 5. నా ఆస్తి, 6. నా ప్రతిభ, 7. నా ప్రజ్ఞ, 8. నా గొప్ప...

అనేవి పుట్టుకొచ్చి, చివరికి, ఈ నేను అనే భావన భూమండలాన్ని కూడా మించిపోయి, ఆకాశపు సరిహద్దును కూడా దాటిపోయి, నిలువెత్తు విశ్వరూపాన్ని దాల్చి, అహంగా ప్రజ్వరిల్లుతుంది.

అహం అనే మాయపొర కమ్మేసినస్థితిలో ఈ నేను నేనే సర్వాంతర్యామిని అని విర్రవీగుతుంది.

నాకు ఎదురేలేదని ప్రగల్భాలూ పలుకుతుంది.

1. పంతాలతో 2. పట్టింపులతో, 3. పగలతో4. ప్రతీకారాలతో తన ప్రత్యర్థిని సర్వనాశనం చేయడానికి సిద్ధపడుతుంది.

1. బాల్య, 2. కౌమార, 3. యౌవన, 4. వార్ధక్య దశలదాకా విస్మృలింగతేజంతో విజేతగా నిలిచిన నేను అనే ప్రభ, ఏదో ఒకనాడు మృత్యుస్పర్శతో కుప్పకూలిపోతుంది.

వందిమాగధులు ఎన్నో ప్రశంసలు చేసిన శరీరం, కట్టెలా మిగులుతుంది.

సుందరీమణులతో మదనోత్సవాలు జరుపుకొన్న దేహం, నిస్తేజంగా పడిఉంటుంది.

సుఖభోగాలతో, ఆస్థైశ్వర్యాలతో, తులతూగిన లినేనులి చుట్టూచేరిన, బంధుమిత్ర సపరివారపు జాలిచూపులకు కేంద్రబిందువుగా మారుతుంది.

కడసారి చూపులకోసం, కొన్ని ఘడియల పాటు ఆపిఉంచిన విగతజీవికి అంతిమయాత్ర మొదలవుతుంది.

మరుభూమిలో చితిమంటల మధ్యే సర్వబంధనాల నుంచీ విముక్తి కలుగుతుంది.

మొలకు చుట్టిన ఖరీదైన కౌపీనంతో సహా, మొత్తంగా కాలి, బూడిద అవుతుంది.

1.నేనే శాసనకర్తను, 2.నేనే ఈ భూమండలానికి అధిపతిని, 3.నేనే జగజ్జేతను... అని మహోన్నతంగా భావించిన నేను లేకుండానే, మళ్ళీ తెల్లవారుతుంది. రోజు మారుతుంది.

ఊపిరితో మొదలై ఊపిరితో ఆగిన నేనులి కథ అలా సమాప్తమవుతుంది.

అందుకే ఊపిరి ఆగక ముందే నేను గురించి తెలుసుకో అంటుంది భగవద్గీత.

చితిమంటలను చూస్తున్నప్పుడు కలిగేది, శ్మశాన వైరాగ్యం మాత్రమే. అది శాశ్వతం కానే కాదు.

నేను గురించిన సంపూర్ణమైన అవగాహనతో ఉన్నప్పుడే, పరిపూర్ణమైన 'వైరాగ్యస్థితి' సాధ్యమవుతుంది.

వైరాగ్యం (అంటే) అన్నీ వదిలేసుకోవడం కానేకాదు.

దేని మీదా మోహాన్ని కలిగిఉండకపోవడం. తామరాకు మీద నీటిబొట్టులా జీవించగలగడం. స్వర్ధనరకాలు ఎక్కడోలేవు. మనలోనే ఉన్నాయి.

మనిషికి, ఆత్మదృష్టి నశించి, బాహ్యదృష్టితో జీవించడమే (అంటే) " నరకం అంతర్ముఖుడై నిత్యసత్యమైన ఆత్మదృష్టిని పొందగలగడం (అంటే)" స్వర్గం.

ఈ జీవనసత్యాన్ని తెలియచేసేదే వేదాంతం.

1. నిజాయతీగా, 2. నిస్వార్థంగా, 3. సద్వర్తనతో, 4. సచ్ఛీలతతో 5. భగవత్ ధ్యానంతో జీవించమనేదే వేదాంతసారం.

అహం బ్రహ్మాస్మి (అంటే) అన్నీ నేనే. అనే స్థితి నుంచి త్వమేవాహమ్ (అంటే) నువ్వే నేను అని భగవంతుడిపట్ల చిత్తాన్ని నిలువుకోగల తాదాత్మ్యస్థితిని చేరుకోగలిగితేనే మానవజన్మకు సార్థకత.

జిల్లా అధికారులూ., సమయపాలన పాటించండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): స్పందన కార్యక్రమానికి జిల్లా అధికారులు నిర్దిష్టమైన సమయానికి కావాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. స్పందనకు ఆలస్యంగా హాజరైన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు. సమయపాలన పాటించని అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పాడేరు ఐటిడి ఏ కార్యాలయంలో స్పందన కార్యాక్రమాన్ని నిర్వహించా రు. స్పందనలో స్వీకరించిన సమస్యలపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి, ప్రధాన కార్యాదర్శి ప్రతీ నెలాస్పందన ఫిర్యాదులపై సమీక్షిస్తున్నారన్నారు. ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు శ్రద్ధతీసుకోవాలన్నారు. స్పందనపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ ముందుగా వస్తే పాఠశాల విద్యార్థులలా దీమాగా వస్తున్నారని అన్నారు. స్పందనకు ఆలస్యంగా వచ్చిన 20 అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేసారు. మంది జిల్లా

105 ఫిర్యాదులు స్వీకరణ

స్పందనకు వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 105 ఫిర్యాదులను స్వీకరించారు. సమస్యలు పరిష్కారంలో తగిన నాణ్యతలు పాటించి ఎప్పటికప్పుడు స్పందన పోర్టల్లో నమోదు. చేయాలన్నారు. పెదబయలు మండలం పాయిపల్లి గ్రామ పంచాయతీ అర్లాబు గ్రామంలో ఆశ వర్కరును నియమించాలని గ్రామస్తులు జె.సోమన్న, పి. కుర్చన్న వినతిపత్రం సమర్పించారు.జి.మాడు గుల మండలం వంతాల పంచాయతీలక్కుపాడు గ్రామానికి రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు పొంగి నర్సింగరావు, కిల్లో సునీల్ కోరారు. కొయ్యూరు మండలం కొనపర్తి పంచాయతీ చుక్కల పనుకు గ్రామా నికి రహదారి, విద్యుత్ సదుపాయ కల్పించాలని సర్పంచ్ ఆర్. శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. హుకుంపేట మండలం ఓల్డా గ్రామానికి చెందిన బలోర్డ్ నర్సమ్మ తనకు విక్రయంద్వారా దళులు పడిన భూమిని తన పేరున రెవెన్యూ రికార్డులలో నమోదు చేయాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వి. అభిషేక్, డి ఆర్ ఓ బి దయానిధి, ఐటిడిఏ ఎపి ఓ వి ఎస్ ప్రభాకరరావు, గిరిజన సంక్షేమ శాఖ డి డి ఐ. కొండల రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ డివి ఆర్ ఎం రాజు, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, పంచాయతీరాజ్ ఐ యు ఇఇ కె. లావణ్య కుమార్, పిఆర్ ఇ ఇ కొండయ్య పడాల్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జమాల్ భాషా పలువురు తాహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

రెండవ పంటను ప్రోత్సహించండి

పాడేరు, (విశాఖ సమాచారమ్): పరిపంట కోతకు వచ్చినందున గిరి రైతులను రెండవ పంటకు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. రైతులకు మేలు చేకూరేలా వ్యవసాయాధికారులు కృషి చేయాలన్నారు. పాడేరు కలెక్టరేట్ సమావేశమందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా వ్యవసాయ సలహా సంఘం సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ, బెంగాల్ గ్రామ విత్తనాలను సబ్సిడీ పై సరఫరా చేయటానికి ప్రతిపాదనలు పంపించాలని, అదేవిధంగా, ఆవాలు, కూరగాయలను రెండవ పంటగా ప్రోత్సహించాలని సూచించారు. కాఫీ గింజలు కోతకు వచ్చినందున మార్కెట్ లో కాఫీ కి ఉన్న డిమాండ్, ధరలను దృష్టిలో ఉంచుకొని మధ్యవర్తులు ధర తగ్గించి కొనుగోలు చేయరాదని ఆదేశించారు. క్రాప్ ఇన్స్యూరెన్స్ చేయించుకున్న వారు దిగుబడి తగ్గితే సంభందిత మండల వ్యవసాయాధికారిని సంప్రదించి ఇన్స్యూరెన్స్ పొందాలని సూచించారు. దళారీలు తూకంలో తక్కువ చూపిస్తే అందుకు సంబంధిత వ్యవసాయ సహాయకులు భాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. 30 కోల్డ్ స్టోరేజ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఉద్యాన, వ్యవసాయ సహాయకులకు లక్ష్య నిర్దేశం గావించి లబ్దిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

మన పంట-ధరలపై నియంత్రణ మనదే

మన పంటకు మనమే ధర నిర్ణయించాలని, ఇందులో మధ్యవర్తుల ప్రమేయం ఉండరాదని కలెక్టర్ సూచించారు. కాఫీ రైతులను ఒక గ్రాటిపైకి తీసుకు వచ్చి పండు స్థాయిలో కిలో రూ.60లు, చెర్రీ స్థాయిలో రూ.180లు, పార్చుమెంట్ స్థాయిలో 330లు కు తక్కువ కాకుండా అమ్మకాలు జరిగేలా చూడాలన్నారు, మధ్యవర్తులు వ్యాపారులు సహకరించాలని కోరారు. మధ్యవర్తులతో సమావేశమై వారికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. అదేవిధంగా పసుపు అమ్మకాలు కూడా జరగాలని, మంచి నాణ్యమైన పసుపు అందించాలని, అం దులో ఎటువంటి మిక్సింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు.

రైతు భరోసా కింద 4900 మంది రైతులు పెండింగ్ లో ఉన్నందున వారికి వెంటనే ఇ కేవైసి పూర్తి చేసి తదుపరి రైతు భరోశా నాటికి లబ్ది చేకూర్చాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా పిఎం కిసాన్ క్రింద 13000 మందికి కూడా కేవైసి అప్డేట్ చేయాలన్నారు. సమావేశంలో భాగంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగులు స్లేక్లీలను కలెక్టర్ ఆవిష్కరించారు.

రూ. 1946.10కోట్లతో ఫొటన్సియల్ లింక్ క్రెడిట్ ప్లాన్ 2023-24 ఆవిష్కరణ

నాబార్డ్ ఆధ్వర్యంలో ఫొటన్సియల్ లింక్ క్రెడిట్ ప్లాన్ 2023-24 పుస్తకాన్ని ఆవిష్కరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 1946.10 కోట్ల రుణాలు వ్యవసాయ, వ్యవసాయేతర రంగాలకి అందించటానికి అంచనా వేసి, అందులో పంటలు పెంచుకోవటానికి రూ. 1272.29 కోట్లు, భూ అభివృద్ధి, వ్యవసాయ యాంత్రీకరణ, పండ్ల మొక్కలు పెంపకం, పాడి పరిశ్రమలకు రూ. 165.14 కోట్లు, సూక్ష్మ చిన్న, మధ్య, పరిశ్రమలకు రూ 177 కోట్లు, గృహనిర్మాణంకు రూ. 66 కోట్లు, స్వయం సహాయక బృందాలకు రూ. 187.32 కోట్లు, ఎగుమతి రంగానికి రూ. 2.40 కోట్లు, విద్యా రంగానికి రూ.6.20 కోట్లు కేటాయించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ సరస్వతి, నాబార్డ్ డిజిఎం శ్రీనివాసరావు, ఎల్ డిఎం రవితేజ, జిల వ్యవసాయ, ఉద్యాన శాఖాధికారులు బి.ఎస్. నందు, రమేష్, మార్కెటింగ్ ఎడి రాకేశ్, పౌర సరఫరాల సహాయ మానేజర్ సాయి, డిఆర్డిఎ పిడి మురళి, వ్యవసాయ శాస్త్రవేత్త సందీప్, వ్యవసాయ సహాయ సంచాలకులు, వయవసాయాదికరులు తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో రహదారి భద్రతా వారోత్సవాలు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా,, జిల్లా కలెక్టర్ రవి పఠాన్ శెట్టి ఆదేశాలు మేరకు పాఠశాలల్లో చదువుతున్న 8,9,10 తరగతి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వై.ఎస్. ఆర్. క్రాంతి అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కె. ఉపాదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థిని, విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా మండల విద్యాశాఖాధికారి డి.వి.డి. ప్రసాద్ హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతా నియమాలును వివరించారు, ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండని పిల్లలుకు తల్లిదండ్రులు వాహనాలును ఇవ్వకూడదని, అలా డ్రైవింగ్ చేస్తూ పిల్లలు పోలీస్ వారికి పట్టుబడితే తల్లిదండ్రులు శిక్షార్హులు అవుతారని, మితిమీరిన వేగంతో వాహనాలు నడుపరాదని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని,కార్లను నడుపుతున్నపుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని,, రోడ్డను దాటాలనే వచ్చినప్పుడు జిబ్రాక్రాస్సింగ్ లైన్ల ద్వారా దాటాలని మీరంతా తల్లిదండ్రులులకు ఈ విషయాలు తెలియపర్చాలని విద్యార్థులకు సూచించారు.తదుపరి వీధులగుండా విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. పీ.డీ.కుందూరు రాజు ఆధ్వర్యంలో విద్యార్థులతో మానవహారం చేయించి, స్లోగన్స్ చెప్పించారు.పాఠశాల ఇంచార్జ్ హెచ్.ఎం, ఎన్.అప్పారావు గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ రాజు, సచివాలయం సిబ్బంది శ్రీనివాస్, మహిళా పోలీసులు పద్మ, సునీత, వై.ఎస్.ఆర్. క్రాంతి సిబ్బంది, ఉపాధ్యా యులు, అప్పారావు, కుందూరు రాజు, సుందరరావు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ముడసర్లపే పార్కులో దివ్యాంగులు కార్తీకమాసం వనభజన కార్యక్రమం

అరిలోవ, (విశాఖ సమాచారమ్): ఆదివారం దివ్యాంగులకు కార్తీకమాసం సందర్భంగా వనభోజన కార్యక్రమాన్ని ఏర్పాటుకు దివ్యాంగుల సంఘం అధ్యక్షులు సురేష్ మీసన్ ముడసర్లోవ పార్క్లో నిర్వహించుటకు సన్నాహాలు చేశారు. సంఘం అధ్యక్షులో నిర్వహిస్తున్నామని సురేష్ మీసన్, ఒమ్మి రామరాజు తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ 7799593999, 9989537603. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సాహు, రఘునాథ్ పండా, గంగరాజు, నరసింగరావు, మోహన్, గణేష్, తిరుపతి, భద్రం తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ శాఖను నిర్వీర్యం చేయకండి

చింతపల్లి, (విశాఖ సమాచారమ్): వైకాపా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఒక్క గృహం నిర్మించక పోగా ఈ ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖ ను నిర్వీర్యం చేస్తుందని సీ పీ ఐ పార్టీ అల్లూరి జిల్లా కార్యదర్శి పాట్టిక సత్యనారాయణ అన్నారు. ఆ పార్టీ స్థానిక మండల కార్యదర్శి పేట్ల పోతురాజు తో కలసి చింతపల్లి వచ్చిన ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలను, అధికారంలోకి వచ్చాక చేస్తున్న పనులకు పొంతన లేదన్నారు. ప్రతీ పేద వానికి సొంత ఇంటి కల సాకారం చేస్తానని చెప్పిన వై యస్ జగన్మోహన్ రెడ్డి నేడు ప్రజలు గృహ నిర్మాణ శాఖ ను మర్చిపోయేలా చేశారని ఆరోపించారు. వైకాపా అధికారంలోకి వచ్చి సుమారు నాలుగు ఏళ్లు కావస్తున్నా గిరిజనులకు నేటికి ఒక్క గృహం నిర్మించి ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. పరిపాలన సాగించే ప్రభుత్వాలు ఎన్నికల సమయం సమీపిస్తున్నప్పుడు మాత్రమే పథకాలు ఎరవేసి తిరిగి అధికారం చేపట్టాలని లక్ష్యంతో ఆలోచన చేయడం అన్యాయం అన్నారు. గిరిజన ప్రాంతంలో తక్కువ సమయంలో గృహాలు మంజూరు చేసి ఆగమేఘాల మీద నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లేకుంటే పథకం నిర్వీర్యం అయిపోతుందని బిల్లులు చెల్లింపు సాధ్యం కాదని చెబుతుండడం తో మన్య ప్రాంతంలో ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఎంతమంది పాలకులు, అధికారులు వచ్చిపోతున్న గిరిజనులు గృహాలు పూర్తిస్థాయిలో నిర్మాణం చేసుకోలేకపో తున్నారని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వాలే వహించాలని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికైనా పాలకులు స్పందించి ఎన్నికలకు ఏడాది సమయం ఉందన్న విషయాన్ని గుర్తెరిగి మన్య ప్రాంతంలో గిరిజనులకు ప్రభుత్వం గృహాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

రేపటి తీరానికి మార్గదర్శనం చూపిస్తూ సీఎం జగన్ పరిపాలిస్తున్నారు

చోడవరం, (విశాఖ సమాచారమ్): దద్దమ్మలు సన్నాసులు టీడీపీ లానే ఉన్నారు కాబట్టే ఆ పార్టీ అంతానికి వచ్చేసింది.వచ్చే ఎన్నికలు టీడిపి కి అఖరివి అని చంద్రబాబు చెప్పకనే చెప్పున్నాడు. పార్టీ క్యాడర్ కూడా ఇదే భావనలో ఉన్నారని మంత్రి ముత్యాల నాయుడు అన్నారు. విశాఖ పరిపాలన రాజధాని అనగానే పైడ్ ఆర్టిస్టుల చేత నాటకాలు ఆడిస్తున్న పనత చంద్రబాబుదేనని అందుకే అడుగడుగునా గుడ్ బై బాబు, గో బ్యాక్ బాబు అంటున్నారని. చంద్రబాబు మాటలు వింటుంటే మతిస్థిమితం లేని వ్యక్తి మాట్లాడేవిగా ఉన్నాయి. చంద్రబాబు మానసిక పతిస్థితికి లోకేష్ లాంటి పప్పు పుట్టటమే కారణం అందుకే కుటుంబ సభ్యులు త్వరగా మానసిక ఆసుపత్రిలో చేర్పించాలని సూచన చేశారు. చంద్రబాబు కి తెదేపా పార్టీ మనుగడ ఉండదని భయం పట్టుకుండని దేవరాపల్లి లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశం అగ్రహం వ్యక్తం చేశారు.

హాస్టల్ సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

చోడవరం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా చోడవరంలో స్థానిక ఎస్సీ కాలేజి హాస్టల్లో సమస్యల పరిష్కారం కోసం PDSO ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి అజయ్ బాబు ని కలిసి విద్యార్థుల సంతకాలతో కూడిన వినతి పత్రం ఇచ్చి పరిష్కరించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా అధికారులు త్వరలోనే హాస్టల్ ని పర్యవేక్షించి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అయితే విద్యార్థుల సమస్యలు ఈ విధింగా వున్నాయి. సరేనా గ్రాసునీటి సదుపాయం లేదు. మరుగుదొడ్ల శుభ్రత లేదు. ఆహారం సరిగా వండడం లేదు. హాస్టల్ పరిసరాలలో డ్రైనేజి కారణంగా, దోమల తెరలు కూడా లేకపోవడంతో విపరీతంగా దోమలు వస్తున్నాయి. ఫ్యాన్లు , లైట్లు కొరత ఉంది. పెండింగ్ లో ఉన్న ఎస్సీ హాస్టల్ల బిల్లులను విడుదల చేయాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలి.ఈ కార్యక్రమంలో PDSO జిల్లా నాయకులు ఎస్.రుద్రి , హాస్టల్ విద్యార్థులు కార్తీక్, శ్యామ్, కుమార్, లక్ష్మణ్ తదితర పదిమంది విద్యార్థులు పాల్గొన్నారు.

సమైకృతిపై బాలలలో అవగాహన కార్యక్రమం

యూనివర్సల్ చిల్డ్రన్స్ డే: ప్రపంచవ్యాప్తంగా పిల్లలలో అంతర్జాతీయ సమైకృతపై అవగాహన, పిల్లల సంక్షేమాన్ని మెరుగుపరచడానికి జరుపుకుంటారు. ఇది 1954 లో స్థాపించబడింది.1959 లో ఈ రోజున యుఎన్ సర్వసభ్య సమావేశం పిల్లల హక్కుల ప్రకటనను ఆమోదించింది.అదే రోజు 1989 లో, యుఎన్ సర్వసభ్య సమావేశం పిల్లల హక్కుల సదస్సును కూడా స్వీకరించింది.

ఆఫ్రికా పారిశ్రామికీకరణ దినం:ఆఫ్రికాలో పారిశ్రామికీకరణ సమస్యలు, సవాళ్ళ గురించి ప్రపంచవ్యాప్తంగా లేవనెత్తడానికి జరుపుకుంటారు.ఆఫ్రికా పారిశ్రామికీకరణ ప్రక్రియను ఉత్తేజపరిచే మార్గాలను పరిశీలించడానికి ఈ రోజు అనేక ఆఫ్రికన్ దేశాల్లోని ప్రభుత్వాలు ఇతర సంస్థల దృష్టిని ఆకర్షిస్తుంది.

ప్రపంచ టెలివిజన్ దినోత్సవం

ప్రపంచ టెలివిజన్ దినోత్సవం:ప్రజల రోజువారి జీవితంలో టెలివిజన్ విభిన్న సమస్యలను ప్రదర్శించడం ద్వారా ప్రజలను ప్రభావితం చేసే సాధనంగా వాటిని గురించి ఈ రోజు హైలైట్ చేస్తుంది.1996 డిసెంబరు 17 న యుఎన్ జనరల్ అసెంబ్లీ ఈ రోజును ప్రపంచ టెలివిజన్ దినోత్సవంగా ప్రకటించింది.

జడ్పీ వైస్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన వైకాపా నేతలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాబూజి నాయుడు మాతృ మూర్తి కీ,శే, మరిశర్ల రమణమ్మ ఇటీవలే స్వర్గస్థులు అయిన సందర్భంగా ఈరోజు పార్వతీ పురం మన్యం జిల్లా, గరుగుబిల్లి మండలం, రావిపలస గ్రామంలో గల వారి నివాసానికి చేరుకుని కీ,, శే,, మరిశర్ల రమణమ్మ చిత్రపఠానికి నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మజ్జ శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జిల్లా ప్రజా ప్రతినిధులు మాజీ మంత్రి కురుపాం శాసన సభ్యురాలు పాముల పుష్ప శ్రీవాణి పార్వతిపురం శాసన సభ్యులు అలజంగి జోగారావు రాష్ట్ర నాయకులు శత్రుచర్ల పరీక్షిత్ రాజు తో పాటు పలువురు జిల్లా ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తలవరం ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద పథకం అమలు పరిశీలన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం అమలు పరిశీలనలో భాగంగా ప్రాంతీయ నిఘా మరియు అమలు అధికారి పి.వి. రవికుమార్ ఆదేశాల మేరకు శనివారం పీరఘట్టం మండలం తలవరం ఉన్నత పాఠశాలను విజిలెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ బి రామారావు సందర్శించినారు. పథక అమలు గూర్చి ఉపాధ్యాయులు, విద్యార్థులు, నిర్వాహకులుతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి సంతృప్తికరంగా ఉండటంతో నాణ్యతను కొనసాగిం చవలసిందిగా నిర్వా హకులకు సూచించారు.

యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు

విజయనగరం: భారతదేశ బంగారు భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి పేర్కొన్నారు. 17 ఏళ్ల నిండిన యువతీ, యువకులు ప్రతి ఒక్కరూ తప్పకుండా ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. రాజాం జి.ఎం.ఆర్. ఐటీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలాక్టరల్ పార్టిసిపేషన్) సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు అవశ్యకతను తెలుసుకోవాలని పేర్కొన్నారు. సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, సగటు పౌరుడిగా తమ ప్రాథమిక కర్తవ్యాలను నిర్వర్తించాలని హితవు పలికారు.

ఓటు హక్కును సక్రమంగా వినియోగించటం ద్వారా మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఓటును ఎట్టి పరిస్థితుల్లోనూ అమ్ముకోవద్దని యువతను కలెక్టర్ హెచ్చరించారు. ఓటు విలువను తెలుసుకోవాలని, భావితరాల వారికి తెలియజేయాలని చెప్పారు. కళాశాల యువత సౌలభ్యం కొరకు స్థానికంగా బి.ఎల్.వో.ను అందుబాటులో ఉంచుతామని కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు.

యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి

యువత ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని వాటి సాధనకు అహర్నిశలూ శ్రమించాలని కలెక్టర్ సూర్యకుమారి సూచించారు. ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ జి.ఎం.ఆర్. ఐటీ కళాశాల విద్యార్థులతో కలెక్టర్ ముఖాముఖి నిర్వహించారు. ఈ క్రమంలో తన జీవిత విశేషాలను విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థి జీవితానికీ.. ఉద్యోగ జీవితానికి ఉన్న తేడాను విద్యార్థులకు వివరించారు. తను ఈ స్థాయికి చేరుకునే క్రమంలో ఎదురైన పరిస్థితులు ఎదుర్కొన్న తీరును వివరించారు. ప్రస్తుత సమాజంలో జరిగే అవినీతికి లంచం తీసుకొనే వారు ఎలా అయితే బాధ్యులు అవుతారో.. లంచం ఇచ్చే వారు కూడా అంతే బాధ్యులు అవుతారని ఒక విద్యార్థి అడిగిన ప్రశ్నకు కలెక్టర్ బదులిచ్చారు.

మున్సిపల్ చైర్ పర్సన్ భర్తను అరెస్ట్‌కు డిమాండ్

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): తమపై దాడి చేసిన పార్వతీపురం మున్సిపల్ చైర్పర్సన్ బోను గౌరీశ్వరి భర్త బోను ఆదినారాయణను వెంటనే అరెస్టు చేయాలని జనసేన పార్టీ నాయకులు కోరారు. శుక్రవారం సాయంత్రం పార్వతీపురం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా నాయకులు చందక అనిల్ కుమార్, రెడ్డి కరుణ, గొర్లి చంటి, వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, బంటు శిరీస్, మానేపల్లి ప్రవీణ్, సిరిపురం గౌరీశంకర్, మండల శరత్ కుమార్, బుల్లి తదితరులు విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం మధ్యాహ్నం వార్డు సందర్శన కార్యక్రమంలో భాగంగా పార్వతీపురం మున్సిపాలిటీలోని బూరాడ వీధికి వెళ్లడం జరిగిందన్నారు. అప్పుడు అక్కడున్న వారు బూరాడ వీధిలో ఉన్న సామూహిక మరుగుదొడ్డు మాయమయ్యాయని, ఆ స్థలం కబ్జాకు గురైందని తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఈ విషయమై ఆ స్థలాన్ని పరిశీలిస్తున్న సమయంలో మున్సిపల్ చైర్ పర్సన్ భర్త బోను ఆదినారాయణ అక్కడికి వచ్చి జనసేన పార్టీ నాయకులు వంగల దాలి నాయుడును దుర్భాషలాడుతూ ఇది గవర్నమెంట్ స్థలము, నా వార్డు మీరెవరు ఇక్కడకి రావడానికి, ఫొటోలు తీసుకోవడానికి మీకేంటి హక్కు అంటూ రంకె లేసాడన్నారు. అనంతరం వీడియో తీస్తున్న ఫోనును లాక్కొని నేలకేసి కొట్టి, షర్టు పట్టుకొని నెట్టువేశాడన్నారు. అనంతరం సమీపంలో రాయిని వెదికి, అక్కడ ఉన్న కర్ర తీసి కొట్టేందుకు ప్రయత్నించాడు అన్నారు. ఈ విషయాన్ని సెల్ఫోన్లో వీడియో తీస్తున్న జనసేన పార్టీ నాయకులు రెడ్డి కరుణపై కూడా కొట్టేందుకు చేయి చాచి సెల్ఫోన్ లాక్కొని సమీపంలో ఉన్న కర్రను తీసి దాడి చేసేందుకు ప్రయత్నించాడన్నారు. అక్కడితో ఆగకుండా ఫోన్లో తమ వాళ్లను పిలిచేందుకు ప్రయత్నించుగా తాము లా అండ్ ఆర్డర్ సమస్య వస్తుందని ఆలోచించి అక్కడ నుండి పట్టణ పోలీస్ స్టేషన్కు వెళ్లి ఎస్సై ఫక్రుద్దీన్ కు ఫిర్యాదు చేశామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ చైర్ పర్సన్ భర్త బోను ఆదినారాయణ రౌడీలా తమపై దాడికి పాల్పడ్డారని తక్షణమే ఆయన్ని అరెస్టు చేయాలన్నారు. భార్య మున్సిపల్ చైర్ పర్సన్ కావడంతో ఆ పొగరుతో ఆయన దాడులకు పాల్పడి దౌర్జన్యాలకు దిగుతున్నారని అన్నారు. తక్షణమే మున్సిపల్ చైర్ పర్సన్ బాధ్యత వహించి రాజినామా చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు దీనిపై దర్యాప్తు చేసి ఆదినారాయణను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. పార్వతీపురంలో జరుగుతున్న దౌర్జన్యాలు కబ్జాలపై జిల్లా కలెక్టర్, పోలీసులు దృష్టి సారించి లా అండ్ ఆర్డర్ సమస్య లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న దురాగతాలను పట్టణ ప్రజలు గమనించాలన్నారు. ఇకపై మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఇకపై దృష్టి పెడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా వేణుగోపాలస్వామి మాస కళ్యాణ మహోత్సవం

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పట్టణంలో స్వయంభు క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయం నందు కార్తిక మాసం పురస్కరించుకుని స్వామివారికి నిర్వహించే మాస కల్యాణ మహోత్సవంలో భాగంగా ఆలయ అర్చకులు విజయ జనార్దన చార్యులు ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో సుమారు 108 మంది దంపతులచే స్వామి వారికి సామూహిక ఉచిత కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా ఉదయం స్వామివారికి విశేష అర్చనలు నిర్వహించి అనంతరం స్వామివారి పట్టు వస్త్రాలను తలంబ్రాలను ఊరేగింపుగా ఆలయం వద్దకు తీసుకువచ్చి సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దిన కళ్యాణ వేదికపై స్వామి అమ్మవార్లను ఉంచి కళ్యాణ కృతవను ప్రారంభించారు. విశ్వక్సేన పూజ పుణ్యాహవచనం లగ్నాష్టక చూర్ణిక మహా సంకల్పం తదితర వేదమంత్రాలతో మాంగల్య ధారణ గావించారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వచించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మీడియాతో మాట్లాడుతూ ప్రతినెల నిర్వహించే మాస కల్యాణ మహోత్సవంలో భాగంగా కార్తీకమాసంలో భక్తులకు ఉచితంగా కళ్యాణం చేసుకునే అవకాశం ఇవ్వడం జరిగిందనీ ఈ కార్యక్రమానికి సహకరించిన భక్తులు పైండా రమా భాస్కరరావు దంపతులకు స్థానిక విద్యా గణపతి నవరాత్రి మహోత్సవ భక్త బృందం సభ్యులకి. వేణుగోపాల స్వామి వారి భక్తులకు ప్రత్యేక అభినందన తెలిపారు.

విద్యార్థుల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ

పాడేరు, (విశాఖ సమాచారమ్): గిరిజన విద్యార్థుల సంరక్షణపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఐటీడిఎ ప్రాజెక్టు అధికారి రోణంకి గోపాలకృష్ణ ఆదేశించారు. శనివారము స్థానిక ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల(నెంబర్)ను సందర్శించారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థి పాంగి నవీన్ మృతిపై ఆరా తీశారు. సంఘటన జరిగిన తీరును, సిబ్బంది తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ పాఠశాలలో పరిసరాలను పరిశీలించారు. నవీన్ ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని నింపారు. ఉపాధ్యాయుల హాజరు పట్టి, విద్యార్థుల హాజరు పట్టి, పాఠశాల రికార్డులు పరిశీలించారు. ఉపాధ్యాయులు అత్యవసరమైతే గాని సెలవులు పెట్టకూడదని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన మెనూ అందించాలని పేర్కొన్నారు. విద్యార్థులకు వాటిబాల్ కిట్లను పంపిణీ చేశారు.

కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఐ. కొండలరావు, సహాయ గిరిజన సంక్షేమ అధికారి ఎల్. రజిని, పాఠశాల ఉపాధ్యాయులు జీవిని ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వెంకంపేట చెక్‌పోస్ట్ వద్ద వాహన తనిఖీలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం ఎస్ ఐ అమ్మి నాయుడు శనివారం పార్వతీపురం పట్టణం వెంకంపేట చెక్పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు అనంతరం వారికి ప్రమాదాలు, డ్రైవింగ్ సేఫ్టీ పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన వాహన సాధకులతో మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. లైసెన్సులతోపాటు వాహనానికి అనుమతి పత్రాలు ఉండాలన్నారు. అధిక స్పీడు అధిక లోటుతో ప్రయాణాలు చేయరాదన్నారు. ఇంటి వద్ద బయలుదేరి మళ్లీ ఇంటికి క్షేమంగా చేరుకోవాలి, భార్య పిల్లలు ఉన్నారన్న ధ్యాస ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు దూరంగా ఉండాలన్నారు. వాహనాల్లో నాటుసారా, గంజాయి తదితర మత్తుపదార్థాలు తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సీపీఎం నేతల ప్రశంస

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): లబ్ధిదారులు ఎవరికి ఇచ్చిన పట్టా నివాస స్థలం పై వారినే గృహాలు నిర్మించుకోవాలని సి పి యం నాయకులు గొర్లె వెంకటరమణ, పాకల సన్యాసిరావు, బంకురు సూరిబాబు, చంచనా ఉమా కలెక్టర్ కు ధన్యవాదములు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదోడి స్వంత ఇంటికళ నెరవేర్చాలని రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాంతంకంగా చేపట్టిన జగనన్న కాలనీల్లో ఇండ్లు సర్వేలుచేసి అర్హులుగా గుర్తించి పట్టాలిచ్చి స్థలాలు చూపించిన లబ్ధిదారులు స్థలాల్లో వేరొవాళ్ళు నిర్మాణాలు చేపట్టడం వలన పార్వతీపురం పట్టణంలో గందరగళం ఏర్పడింది.సుమారు నెలరోజుల నుండి నేటివరకు పార్వతీపురంలో ఇదేతంతు జరుగుతున్న హౌసింగ్ మున్సిపాలిటి రెవిన్యు డిపార్ట్ మెంటువారు చోద్యం చూసారేతప్పా ఏమిచేయలేకపోయారు.ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా డిపార్ట్ మెంట్లను,ఆన్ లైన్ విధానాన్ని లెక్కచేయకుండా నేనేరాజు,నేనేమంత్రి అనివిర్రవీగినవారికి గుణపాఠం చెప్పేవిధంగా ప్రభుత్వ నియమ,నిబందనలు చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని పత్రికల ద్వార తెలిపిన కలెక్టరుగారికి ధన్యవాదములు తెలియజేసారు.

సంపూర్ణ కార్తీక మహాపురాణం

(నిత్య పారాయణ గ్రంథము)

ఇరువది ఏడవ రోజు పారాయణము

త్రయోవింశోధ్యాయము

విష్ణుగణాలు చెప్పిన చోళ, విష్ణుదానుల కథానంతరం, ధర్మదత్తుడు మరలా వారిని 'ఓ గణాధిపతులారా! జయ విజయులు వైకుంఠమందలి విష్ణుద్వారపాలకులని వినివున్నాను. వారెటువంటి పుణ్యం చేసుకొనడం వలన విష్ణున్వరూపులై అంతటి స్థానాన్ని పొందారో తెలియజేయండి' అని అడగడంతో ఆ గణాధిపతులు చెప్పనారంభించాడు.

జయ విజయుల పూర్వజన్మలు

తృణబిందుడి కూతురు దేవహూతి. ఆమె యందు కర్దమ ప్రజాపతి యొక్క దృకలనం జరగడం వలన ఇద్దరు కుమారులు కలిగారు. వారిలో పెద్దవాడు జయుడు, రెండో వాడు విజయుడు. వాళ్లిద్దరూ కూడా విష్ణుభక్తి పరాయణులే అయ్యారు. అనంతరం అష్టాక్షరీ మంత్రాన్ని జపించడం వలన వాళ్లు విష్ణు సాక్షాత్కారాన్ని కూడా పొందారు. వేదవిదులయ్యారు. యజ్ఞాలు చేయించడంలో ప్రజ్ఞ గలవారుగా ప్రసిద్ధి చెందారు. అందువలన, మరుత్తుడనే రాజు వీరిద్దరి వద్దకు వచ్చి తన చేత యజ్ఞం చేయించవలసిందిగా వాంఛించాడు. అన్నదమ్ములిద్దరూ కలిసి వెళ్లి, ఒకరు బ్రహ్మ, మరొకరు యాజకులుగా వుండి, ఆ యజ్ఞాన్ని దిగ్విజయంగా నెరవేర్చారు. సంతుష్టుడైన మరుత్తు, వారికి అగణితమైన దక్షిణలనిచ్చాడు. ఆ సొమ్ముతో ఈ అన్నదమ్ములు ఎవరికి వారుగా విష్ణుయజ్ఞం నిర్వర్తింపదలచారు. తదర్థంగా మరుత్తు ఇచ్చిన - మహాదక్షిణను పంచుకోవడములో ఇరువురికీ తగాదాలు వచ్చాయి. ఇద్దరికీ చెరిసగం అనేది జయుడి వాదం కాగా, తనకు ఎక్కువగా వాటా కావాలని విజయుడు కోరాడు. ఆ వాదోపవాద క్రోధంతో జయుడు అలిగి 'నువ్వు మొసలివై పొమ్మని' శాపం పెట్టాడు. అంతటితో జయుడు ఊరుకోక 'అహంకారంతో శపించిన నువ్వు, సాహంకారియైన సామజమై పుడతావులే' అని ప్రతిశాపమిచ్చాడు. ఇలా పరస్పర శప్తులైన ఆ సోదరులిద్దరూ విష్ణార్పన చేసి ఆయనను సాక్షాత్కరింప చేసికొనినవారై తమ శాపాలనూ, తత్పార్వావరాలనూ విన్నవించుకుని శాపవిముక్తులై ఆ శ్రీహరినే ఆశ్రయించారు. "హే భగవాన్! నీకింతటి చేరువ భక్తులమైన మేము మొసలిగానూ, ఏనుగుగానూ పుట్టడం చాలా ఘోరమైన విషయం. కనుక మా శాపాల నుంచి మమ్ములను మళ్లించు' అని మనవి చేశారు.

అందుకు మందహాసం చేస్తూ అంబుజనాభుడు 'జయ విజయులారా! నా భక్తుల మాటలు పొల్లుపోనీకపోవడమే నా విధి. వాటిని అసత్యాలుగా చేసే శక్తి నాకు లేదు. పూర్వం ప్రహ్లాద వాక్యం కోసం స్తంభం నుంచి ఆవిర్భవించాను. అంబరీషుని వాక్యం ప్రకారం దశావతారాలనూ ధరించాను. అందువలన మీరు సత్యం తప్పనివారై - మీ మీ శాపాలను అనుభవించి అంతట్లో వైకుంఠాన్ని పొందండి' అని ఆదేశించడంతో తదాదేశాన్ని శిరసావహించి ఆ జయ విజయులిద్దరూ గండకీనది ప్రాంతాన మకర, మాతంగాలుగా జన్మించి, పూర్వ జన్మ జ్ఞానం కలవారై - విష్ణు చింతనతోనే కాలం గడుపసాగారు. అలా వుండగా ఒకానొక కార్తీకమాసం ప్రవేశించింది.

ఆ కార్తీకమాసంలో కార్తీకస్నానం చేయాలనే కోరికతో - ఏనుగైన జయుడు గండకీ నదికి వచ్చాడు. నీటిలోనికి దిగిందే తడవుగా అందులోనే మొసలిగా వుంటున్న విజయుడు ఏనుగును గుర్తించి దాని పాదాన్ని బలంగా నోటగరిచాడు. విడిపించుకోడానికి చేసిన ప్రయత్నాలు విఫలం కావడంతో గజదేహుడైన జయుడు విష్ణువును ప్రార్థించాడు. తలచినదే తడవుగా ప్రత్యక్షమైన తార్క్ష్యవాహనుడు తన చక్రాయుధాన్ని ప్రయోగించి ఆ కరిమకరులు రెండింటినీ ఉద్ధరించి వారికి వైకుంఠ ప్రాప్తిని కలిగించాడు. తదాదిగా ఆ స్థలం హరిక్షేత్రంగా విరాజిల్లసాగింది. విష్ణు ప్రయుక్త చక్రాయుధం ఒరిపిడి వలన ఆ గండకీనదిలోని శిలలు చక్ర చిహ్నాలతో కూడుకొన్నవయ్యాయి. ఓ ధర్మదత్తా! నీచే అడుగబడిన వారైన విష్ణు ద్వారపాలకులకు జయ విజయులు వారిద్దరే. అందువలన నీవు కూడా దంభమాత్సర్యాలను దిగవాడీ, సమదర్శనుడిపై సుదర్శనాయుధుడి చరణ సేవలను ఆచరించు. తులా, మకర, మేష సంక్రమణాలతో ప్రాతఃస్నానాలు ఆచరించు. తులసీవన సంరక్షణమందు నిష్ఠగలవాడిపై ప్రవర్తించు. గోబ్రాహ్మణులునూ, విష్ణుభక్తులనూ సర్వదా సేవించు. కొర్ర ధాన్యము, పుంకడుగు నీరు, వంగ మొదలైన వాటిని విసర్జించు. జన్మ ప్రభృతిగా నీవు అనుష్ఠిస్తున్న ఈ కార్తీక విష్ణువ్రతం కంటె - దాన, తపో, యజ్ఞ తీర్థాలు ఏవీ కూడా గొప్పవి కావని గుర్తుంచుకో. ఓ విప్రుడా! దైవ ప్రీతికరమైన విష్ణు వ్రతాచరణం వలన నీవూ, నీ పుణ్యంలో సగభాగం అందుకొనడం వలన ఈ కలహ కూడా ధన్యులయ్యారు. ప్రస్తుతం మేమూ ఆమెను వైకుంఠానికి తీసుకుని వెడుతున్నాము' అని విష్ణుగణాలు ధర్మదత్తునితో హితవాడి అతనిని పునః నియమవ్రత నిష్ఠుడిని చేసి కలహా సమేతంగా విమానాన వైకుంఠానికి బయలుదేరారు.

నారదుడు చెబుతున్నాడు! 'పృథురాజా! అతి పురాతనమైన ఈ పుణ్యేతిహాసాన్ని ఏ మానవుడైతే వింటున్నాడో, ఇతరులకు వినిపిస్తున్నాడో, వాడు శ్రీ మహావిష్ణువు యొక్క సంపూర్ణానుగ్రహానికి పాత్రుడై - విష్ణు సాన్నిధ్యాన్ని పొందదగిన జ్ఞానాన్ని పొందుతూన్నాడు. త్రయవింశోధ్యాయ స్సమాప్తః (ఇరువది మూడవ అధ్యాయము సమాప్తము)

చతుర్వింశోధ్యాయః

నారదుడు చెప్పినదంతా విని, ఆశ్చర్యమయుడైన పృథు చక్రవర్తి - "హే దేవర్షి! ఇప్పుడు నువ్వు చెప్పిన హరిక్షేత్రం, గండకీ నదులు లాగానే గతంలో కృష్ణ, సరస్వతీత్యాది నదుల గురించి విన్నాను. ఆ మహా మహిమలన్నీ ఆ నదులకు చెందినవా? లేక, ఆ క్షేత్రాలకు చెందినవా? విశదపరచవే' అని కోరగా మరలా నారదుడు చెప్పసాగాడు. 'శ్రద్ధగా విను. కృష్ణానది సాక్షాత్తూ విష్ణున్వరూపం. సరస్వతీనది శుద్ధ శివన్వరూపం. వాటి సంగమ మహాత్మ్యం వర్ణించడం బ్రహ్మకు కూడా అసాధ్యమే అవుతుంది.

కృష్ణా - సరస్వతీ నదుల ప్రాదుర్భావము

ఒకానొక చాక్షుష మన్వంతరంలో, బ్రహ్మదేవుడు సహ్యపర్వత శిఖరాలపై నవనం చేసేందుకు సమాయత్తుడయ్యాడు. హరిహరులతో సహా సర్వదేవతలూ, మునులూ కూడా కలసి ఒకానొక దైవత ముహూర్తంలో బ్రహ్మకు యజ్ఞ దీక్ష నీయడానికి నిర్ణయించి - కర్త యొక్క కళత్రమయిన సరస్వతికి విష్ణుమూర్తి ద్వారా కబురు పంపారు. అయినా సరస్వతి సమయానికి అక్కడకు చేరుకోలేదు.

దీక్షా ముహూర్తం అతిక్రమించరాదనే నియమం వలన భృగుమహర్షి - "హే విష్ణూ! సరస్వతి ఎందుకు రాలేదో తెలియదు. ముహూర్తం దాటిపోతోంది. ఇప్పుడేమిటి గతి?' అని ప్రశ్నించడంతో శ్రీహరి చిరునవ్వు నవ్వుతూ 'సరస్వతి రాని పక్షంలో బ్రహ్మకు మరి యొక భార్యయైన గాయత్రి దీక్షాపరిగా విధించండి' అని సలహా యిచ్చాడు. ఆ సలహాను శివుడు కూడా సమర్థించడంతో భృగువు గాయత్రిని రప్పించి, బ్రహ్మ యొక్క దక్షిణభాగంలో ముందుగా ఆమెను ప్రవేశ పెట్టి దీక్షావిధిని ఏర్పరిచాడు. ఆ విధంగా ఋషులందరూ కలసి హరిహరుల సమక్షంలో బ్రహ్మకు దీక్షనీయడం పూర్తి చేయగానే అక్కడకు సరస్వతి చేరుకుంది. తన స్థానంలో దీక్షితురాలయి వున్న తన సవతిని గాయత్రిని చూసి మత్సరవతియై -

స్వరేవాచ: శ్లో ॥ అపూజ్యా యత్రపూజ్యంతే, పూజ్యానాం చవ్యతిక్రమః

త్రీణితత్ర భవిష్యంతి దుర్భిక్షం మరణం భయం ।

'ఎక్కడైతే పూజార్హత లేనివారు పూజింపబడుతున్నారో, మరియు పూజనీయులు పూజింప బడడము లేదో - అక్కడ కరువు, భయము, మరణము - అనే మూడు విపత్తులు కలుగుతాయి. ఈ బ్రహ్మకు దక్షిణ భాగాన నా స్థానంలో ఉపవిష్టురాలైన ఉవిద ప్రజలకు కనుపించనటువంటి రహస్య నదీ రూపమును పొందుగాక! ఓ బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులారా! మీరందరూ ఈ యజ్ఞ వాటికలో వుండి కూడా, నా సింహాసనాన నాకన్నా చిన్నదానిని ఆసీనురాలిని చేశారు. గనక మీరు కూడా జడీభూత నదీరూపాలను పొందండి' అని శపించింది. ఆ సరస్వతీ క్రుద్ధ వచనాలను వింటూనే, చిన్నన లేచిన గాయత్రి - దేవతలు వారించుతున్నా సరే వినకుండా ఈ బ్రహ్మ నీకు ఏ విధంగా భర్తయో, అదే విధంగా నాకు కూడా భర్తేనని విస్మరించి అకారణంగా శపించావు గనుక నువ్వు కూడా నదీ రూపాన్ని పొందు' అని ప్రతిశాపమిచ్చింది. ఈ లోపల హరిహరులూ వాణిని సమీపించి 'మేము నదులమయినట్లయితే లోకాలన్నీ అతలాకుతలమయిపోతాయి. గనుక, అవివేక భూయిష్ఠమైన నీ శాపాన్ని మళ్లించుకోమన్నారు. కాని ఆమె వినలేదు. 'యజ్ఞాదిలో మీరు విష్ణుశ్వర పూజ చేయక పోవడం వలనే - నా కోప రూపంగా యాగం విఘ్నపడి ఆగమయ్యింది. పలుకుల పడతినైన నా మాట తప్పదు. మీరందరూ నదీరూపాలను ధరించి, మీ అంశలు జడత్వాన్ని వహించవలసినదే, నవతులమైన నేను, గాయత్రీ కూడా నదులమై పశ్చిమాభిముఖంగా ప్రవహించబోతున్నాము' అని చెప్పింది. ఆమె మాటలు వింటూనే సకల దేవతాంశలూ జడాలుగానూ, రూపాలు నదులుగానూ పరిణమించాయి. ఆ సమయంలో విష్ణుమూర్తి కృష్ణానదిగానూ, మిగిలిన వారు ఇతరేతర నదీ రూపాలుగానూ మారిపోయారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు నదులై - తూర్పుముఖంగానూ, వారి వారి భార్యలు నదులై - పశ్చిమాభిముఖంగానూ, ప్రవహించ నారంభించారు. గాయత్రీ, సరస్వతీ నదీ రూపాలు - సావిత్రీ అనే పుణ్యక్షేత్రంలో సంగమాన్ని పొందాయి.

ఈ యజ్ఞంలో ప్రతిష్ఠితులైన శివ, కేశవులు - మహాబలుడు, అతిబలుడు అనే దేవతా స్వరూపులయ్యారు. సర్వపాపహారిణియైన ఈ కృష్ణానదీ ప్రకర్షత్త్రిని భక్తితో చదివినా, వినినా వినిపించినా - వారి వంశమంతా కూడా నదీ దర్శన స్నాన పుణ్యఫలవంతమై తరించిపోతుంది.

ఇరువది మూడు, ఇరువది నాలుగు-అధ్యాయములు

ఇరువది ఏడవ (బహుళ ద్వాదశి రోజు పారాయణము సమాప్తము

ఇరువది ఎనిమిదవ రోజు పారాయణము

పంచవింశోధ్యాయః

శ్రీకృష్ణుడు చెబుతున్నాడు: సత్యభామా! నారద ప్రోక్తాలైన సంగతులతో అశ్చర్యమానసుడయిన పృథువు ఆ ఋషిని పూజించి, అతని వద్ద సెలవు తీసుకున్నాడు. ఆ కారణంగా ఈ మూడు వ్రతాలూ కూడా నాకు అత్యంత ప్రీతిపాత్రాలయి వున్నాయి. మాఘ, కార్తీక వ్రతములు పవిత్ర తిథులలో ఏకాదశి, క్షేత్రములలో ద్వారక నాకు అత్యంత ప్రియమైనవి సుమా! ఎవరయితే వీటిని విధివిధానంగా ఆచరిస్తారో వాళ్లు నాకు యజ్ఞాది క్రతు కర్మకాండలు చేసిన వారి కంటే కూడా చేరువ సన్నిహితులవుతున్నారు. అటు వంటి వాళ్లు - నా కరుణాపూర్వులై పాపభీతి లేని వాళ్లవుతారు.

శ్రీకృష్ణ వచనామృత శ్రవణజాత విస్మయమైన సత్యభామ - 'స్వామీ! ధర్మదత్తునిచే ధారబోయబడిన పుణ్యం వలన 'కలహ'కు కైవల్యం లభించింది. కేవలం కార్తీక స్నానపుణ్యం వలన రాజద్రోహి పాపాలు పటాపంచలయిపోతున్నాయి. స్వయంకృతాలో, కర్తల నుండి దత్తములో అయినవి సరే! అలా కాకుండా మానవజాతికి పాప పుణ్యాలేర్పడే విధానమేమిటి? దానిని వివరించు' అని కోరడంతో - గోవిందుడిలా చెప్పసాగాడు.

పాప పుణ్యములు ఏర్పడు విధానము

శ్లో॥ దేశ గ్రామకులానిన్యు రోగభాంజికృతాదిమ ।

కలౌతు కేవలం కర్తా ఫంభకృణ్యు పాపమో: ॥

'ప్రియా! కృతయుగంలో చేయబడిన పాప పుణ్యాలు గ్రామానికీ, ద్వాపరయుగం లోనివి వారి వారి వంశాలకీ చెందేవి. కలియుగంలో చేయబడిన కర్మఫలం మాత్రం కేవలం ఆ కర్తకాక్కడే సిద్ధిస్తుంది.

సంసర్గ రహిత సమాయత్తములయే పాప పుణ్యాలను గురించి చెబుతాను విను. ఫలాపేక్ష కలిగిన మానవుడు ఒక పాత్రలో భుజించటం వలన, ఒక స్త్రీతో రమించడం వలన కలిగే పాప-పుణ్యాలను తప్పనిసరిగానూ, సంపూర్తిగానూ అనుభవిస్తున్నాడు. చేలాది బోధనవల వలన, యజ్ఞము చేయడం వలన, పంక్తి భోజనం చేయడం వలన కలిగే పాప-పుణ్యాలలో నాలగవ వంతును మాత్రమే పొందుతున్నాడు. ఇతరులచే చేయబడే పాప పుణ్యాలను చూడడం వలన, తలంచుకోవడం వలన అందులోని వందవ భాగాన్ని తాను పొందుతున్నాడు. ఇతరులను దూషించేవాడూ, తృణీకరిం చేవాడు, చెడుగా మాట్లాడేవాడు, పితూరీలు చేసేవాడూ - వీడు ఇతరుల పాపాలను తాను పుచ్చుకుని పుణ్యాన్ని జారవిడుచుకుంటున్నాడని తెలుసుకో - తన భార్య చేతనో, కొడుకు చేతో, శిష్యుని చేతనో తప్ప, ఇతరుల చేత సేవలు చేయించుకొన్నట్లయితే తప్పనిసరిగా వారికి తగినంత ద్రవ్యమును ఇచ్చి తీరాలి. అలా ఇవ్వని వాడు తన పుణ్యంలో సేవానురూపమైన పుణ్యాన్ని ఆ ఇతరులకు జార విడుచుకున్న వాడవుతున్నాడు. పంక్తి భోజనాలలో, భోక్తలలో ఏ లోపం జరిగినా, ఆ లోపం ఎవరికి జరిగిందో వారు యజమానుల పుణ్యంలో అరవ భాగాన్ని హరించిన వారవుతున్నారు. స్నాన, సంధ్యాదులు ఆచరిస్తూ ఇతరులను తాకినా, ఇతరులతో పలికినా - వారు తమ పుణ్యంలో అరవ వంతును, ఆ ఇతరులకు కోల్పోతారు. ఎవరి నుండి అయినా యాచన చేసి తెచ్చిన ధనంతో ఆచరించిన సత్కర్మ వలన కలిగే పుణ్యం ధనమిచ్చిన వానికే చెందుతుంది. కర్తకు కర్మఫలం విన మరేమీ మిగలదు. దొంగిలించి తెచ్చిన పరద్రవ్యంతో చేసే పుణ్య కర్మ వలన పుణ్యం ఆ ధనం యొక్క యజమానికే చెందుతుంది తప్ప ఈ కర్మకునికి దక్కదు. ఋణశేషం వుండగా మరణించిన వారి పుణ్యంలో శేష ఋణానికి తగినంత పుణ్యం ఋణదాతకు చెందుతూ వుంది. పాపంగాని, పుణ్యంగాని - ఫలానా పని చేయాలనే సంకల్పం కలిగినవాడూ, ఆ పని చేయడంలో తోడువడేవాడు, దానికి తగినంత సాధన, సంపత్తిని సమకూర్చినవాడు, ప్రోత్సహించేవాడు తలా ఒక అరవ వంతు ఫలాన్ని పొందుతారు. ప్రజల పాప - పుణ్యాలలో రాజుకు, శిష్యుని వాటిలో గురువుకు, కుమారుని నుండి తండ్రికి, భార్య నుండి భర్తకు అరవభాగం చేరుతుంది. ఏ స్త్రీ అయితే పతిభక్త కలదై. నిత్యం తన భర్తను సంతోష పెడుతుందో ఆ స్త్రీ తన భర్త చేసిన పుణ్యంలో సగభాగానికి అధికారిణి అవుతుంది. తన సేవకుడో, కొడుకో గాని ఇతరుని చేత ఆచరింపచేసిన పుణ్యాలలో తనకు అరవ వంతు మాత్రమే లభిస్తుంది. ఈ విధంగా ఇతరులెవరూ మనకి దానం చేయకపోయినా, మనకే నిమిత్తము లేకపోయినా వివిధ జనసాంగత్యాల వలన - పాప-పుణ్యాలు మానవులకు ప్రాప్తించక తప్పదు లేదు. అందువలనే సజ్జన సాంగత్యం చాలా ప్రధానమని గుర్తించాలి. ఇందుకు ఉదాహరణగా ఒక కథ చెబుతాను విను.

పంచవింశోధ్యాయ స్సమాప్తః (ఇరువది అయిదవ అధ్యాయము సమాప్తము)

షడ్వింశోధ్యాయము

ధనేశ్వరుడి కథ - సత్సాంగత్య మహిమ

బహుకాలం పూర్వం అవంతీపురంలో ధనేశ్వరుడనే బ్రాహ్మణుడుండేవాడు. సహజంగానే ధనికుడయిన అతగాడు కులాచార భ్రష్టుడయి పాపాసక్తుడయి చరించేవాడు. అసత్యభాషణం, చౌర్యం, వేశ్యాగమనం, మధుపానం - ఇత్యాది దుష్కర్మలలో చురుకుగా పాల్గొనడమే కాక షడ్రసాలూ, కంబళ్ళు చర్మాలు మొదలైన వస్తకాలు కూడా చేసేవాడు.

వర్తకం నిమిత్తము ఒక దేశము నుంచి మరొక దేశానికి వెళ్లడం అతని అలవాటు. అదే విధంగా ఒకసారి మహిష్మతీ నగరం చేరాడు. ఆ నగర ప్రాకారం చుట్టూ నర్మదానది ప్రవహిస్తూ వుంది. ధనేశ్వరుడు ఆ పట్టణంలో వర్తకం చేసుకుంటూ వుండగానే - కార్తీకమాసం ప్రవేశించింది. దానితో ఆ ఊరు అతి పెద్ద యాత్రాస్థలిగా పరిణమించింది. పచ్చేపాయే జనాల రద్దీ వలన వర్తకం బాగా జరుగుతుంది కదా! ధనేశ్వరుడు నెలంతా అక్కడే వుండిపోయాడు. వర్తక లక్ష్యంతో ప్రతి రోజూ నర్మదా తీరంలో సంచరిస్తూ అక్కడ స్నాన, జప, దేవతార్చన విధులు నిర్వహిస్తున్న వారిని చూశాడు. నృత్యగాన మంగళ వాద్యయంతంగా హరికీర్తనలనూ, కథలనూ ఆలాపిం చేవారూ, విష్ణు ముద్రలను ధరించిన వాళ్లూ, తులసి మాలలతో అలరారుతున్న వాళ్లూ అయిన భక్తులను చూశాడు. చూడటమే కాదు, నెల పొడుగునా తానక్కడే మసలుతూండటం వలన వారితో పరిచయం కలిగింది. వారితో సంభాషిస్తూండే వాడు. ఎందర్నో పుణ్యపురుషులను స్వయంగా స్పృశించాడు. తుదకు ఆ సర్జన సాంగత్యం వలన అప్పుడప్పుడు విష్ణు నామోచ్చరణం కూడా చేసేవాడు. నెల రోజులూ ఇట్టే గడిచిపోయాయి. కార్తీ కోద్యాపనా విధిని, విష్ణు జాగరాన్నీ కూడా దర్శించాడా ధనేశ్వరుడు. పౌర్ణమినాడు గో బ్రాహ్మణ పూజలు ఆచరించి, దక్షిణ భోజనాదులను సమర్పించే వ్రతస్థులను చూశాడు. పిదప సాయంకాలం శివ ప్రీత్యర్థం చేయబడే దీపోత్సవాలను తిలకించాడు. సత్యభామా! నాకు అత్యంత ప్రీతికరమైన కార్తీకమాసంలో శివారాధన దేనికి! అని ఆశ్చర్యపడకు సుమా!

శ్లో॥ మమరుద్రస్యయః కశ్చి దంతరం

పరికల్పయేత్

తస్య పుణ్య క్రియాస్సర్వానిష్ప లాస్యుర్న సంశయః ॥

ఎవరైతే నన్నూ, శివుణ్ణి భేదభావంతో చూస్తారో, వారి యొక్క సమస్తమైన పుణ్య కర్మలూ నాశ్రద్ధాయై పోతాయి. అదీగాక ఆ శివుడు కార్తీక పౌర్ణమినాడే త్రిపుర సంహారం చేసిన వాడవడం చేత కూడా, ఆయనన రోజున ఆరాధిస్తారు, ఇక, ధనేశ్వరుడీ పూజా మహాత్మ్యాలనన్నింటినీ ఎంతో ఆశ్చర్యంతోనూ, వాంఛతోనూ చూస్తూ అక్కడక్కడే తిరుగుతున్నాడు. కాని, ఆ సమయంలోనే కాలవశాన ఒక కృష్ణసర్పం అతనిని కాటు వేయటం, తక్షణమే స్పృహ కోల్పోవడం, అపస్మారకంలో వున్న అతగాడికి అక్కడి భక్తులు తులసి తీర్థాన్ని సేవింప చేయడం - ఆ అనంతరం క్షణంలోనే ధనేశ్వరుడు దేహ త్యాగం చేయడం జరిగింది. మరుక్షణమే యమదూతలు వచ్చి అతని జీవుని పాశబద్ధుడిని చేసి, కొరదాలతో మోదుతూ యముని వద్దకు తీసుకు వెళ్లారు. యముడు అతని పాప-పుణ్యాల గురించి విచారణ అరంభించగా చిత్రగుప్తుడు - 'హే ధర్మరాజా! వీడు ఆ గర్భ పాపాత్ముడే గాని, అణువంతయినా పుణ్యం చేసిన వాడు కాదని చెప్పాడు. ఆ మాట మీద దండధరుడు తన దూతల చేత ధనేశ్వరుడి తలను చితుగగొట్టించి, కుంభీపాక నరకంలో వేయించాడు.

కానీ, ధనేశ్వరుడు ఆ నరకంలో పడగానే, అక్కడి అగ్నులు చప్పగా చల్లారి పోయాయి. ఆశ్చర్యపడిన దూతలీ విషయాన్ని కాలునికి విన్నవించారు. అంతకంటే అబ్బురపడిన నరకాధీశుడు తక్షణమే ధనేశ్వరుని తన కొలువుకు పిలిపించి పున్రర్విచారణను తలపెట్టుతూండగా అక్కడికి విచ్చేసిన దేవర్షియైన నారదుడు 'ఓ యమధర్మరాజా! ఈ ధనేశ్వరుడు తన చివరి రోజులలో నరక నివారకాలయిన పుణ్యాలను ఆచరించాడు. గనుక, ఇతనిని నీ నరకం ఏమీ చేయలేదు. ఎవరైతే పుణ్య పురుష దర్శన, స్పర్శన, భాషణలకు పాత్రులో వారా సజ్జనుల యొక్క పుణ్యంలో అరవ భాగాన్ని పొందుతూ వున్నారు. అటువంటిది ధనేశ్వరుడు ఒక నెల పాటు కార్తీక వ్రతస్థులయిన ఎందరెందరో పుణ్యాత్ములతో సాంగత్యం చేసి విశేష పుణ్య భాగాలను పొంది వున్నాడు. కార్తీక వ్రతస్థుల సహజీవనం వలన ఇతను కూడా సంపూర్ణ కార్తీక వ్రతఫలాన్ని అర్జించుకున్నాడు. అదీగాక అవసానవేళ హరిభక్తుల చేత తులసి తీర్థమును పొందాడు. కర్ణపుటాలలో హరి నామ స్మరణం జరుపబడింది. పుణ్య నర్మదా తీర్థాలతో వీని దేహము, సుస్నాతమయ్యింది. అందరు హరిప్రియుల ఆదరణకు పాత్రుడయిన ఈ విప్రుడు నరకానుభవానికి అతీతుడేనని తెలుసుకో. ఇతగాడు దేవతా విశేషుడు. పుణ్యాత్ముడైన ఈ భానురుడు - పాప భోగాలయిన నరకమందు వుండేందుకు అనర్హుడు' అని బోధించి వెళ్లాడు.

ఇరువది అయిదు, ఇరువది ఆరు- అధ్యాయములు

ఇరువది ఎనిమిదవ (బహుళ త్రయోదశి రోజు పారాయణము సమాప్తము

శీతాకాలం ఈ ఆహారం తింటే అనారోగ్యాలు వస్తాయ్.. జాగ్రత్త..!

శీతాకాలం స్టార్ట్ అయ్యింది. ఈ సీజన్‌లో ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా జలుబు, దగ్గు, శ్వాసకోశ సమస్యలు, ఫ్లూ, ఇన్ఫెక్షన్లు, కీళ్ల నొప్పులు వంటి ప్రాబ్లమ్స్ ఇబ్బంది పెడుతూ ఉంటాయి. అంతే కాకుండా ఉష్ణోగ్రత తగ్గుదల కారణంగా శరీరంలో ఇమ్యూనిటీ కొంత ఇన్‌యాక్టివ్‌గా ఉంటుంది. దీంతో అనారోగ్యాలు త్వరగా ఎటాక్ చేస్తాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఆరోగ్య విషయంలో మరింత కేర్ తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఈ కాలంలో ఆరోగ్యకరమైన, పోషకమైన ఆహారం తీసుకుంటే.. అనేక వ్యాధులను నివారించవచ్చని అంటున్నారు. ఒక్కో కాలంలో ఒక్కో రకమైన ఆహారం మన శరీరానికి సూట్ అవుతుందని నిపుణులు సూచిస్తున్నారు. దీనికి విరుద్ధంగా, మన ఆహార అలవాట్లు ఉంటే అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. చలికాలంలో.. శీతలీకరణ ప్రభావాన్ని కలిగించే ఆహారాలకు దూరంగా ఉండాలి. బదులుగా, శరీరానికి వేడిని అందించే ఆహార పదార్థాలను మన డైట్‌లో చేర్చుకోవాలి.

పెరుగు.. శీతాలంలో మన శరీరంలో ఇమ్యూనిటీ కొంత వీక్‌గా ఉంటుంది. ఇన్ఫెక్షన్లు మనల్ని త్వరగా ఎటాక్ చేస్తాయి. ఇలాంటి పరిస్థితుల్లో.. కూలింగ్ ఎఫెక్ట్ ఉండే పెరుగు తిండే.. శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. ఈ కాలంలో పెరుగు తిండే.. దగ్గు, జలుబు, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి.

పాలు/పాల ఉత్పత్తులు.. ఆయుర్వేదం ప్రకారం, పాలు/ పాల ఉత్పత్తులు శ్లేష్మాన్ని ఎక్కువగా ఉత్పత్తి చేస్తాయి. మీరు ఇప్పటికే ఊపిరితిత్తుల సమస్యలతో బాధపడుతున్నా, దగ్గు, జలుబు తరచుగా వస్తున్నా పాలు/ పాల ఉత్పత్తులను లిమిట్‌గా తీసుకోవడమే మంచిది.

సలాడ్స్.. సలాడ్స్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ, శీతాకాలంలో సలాడ్స్‌ను తక్కువగానే తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. సలాడ్స్‌లోని తాజా కూరగాయలు శీతలీకరణ ప్రభావాన్ని కలిగిస్తూ ఉంటాయి. ఇవి తిండే.. మన జీర్ణక్రియ మందగిస్తుంది. దీనివల్ల, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. మీరు శీతాకాలంలో సలాడ్ తినాలనుకుంటే.. దానిలో ముల్లంగి, క్యారెట్ వంటి సీజనల్ వెజిటేబుల్స్‌ను యాడ్ చేసుకోండి. ఇవి ఈ సీజన్‌కు బెస్ట్.

చల్లని జ్యూస్‌లు.. కొంతమంది చలికాలంలోనూ ఐస్ క్యూబ్స్ వేసిన జ్యూస్‌లు, కూల్ డ్రింక్స్ తాగుతూ ఉంటారు. ఇవి తాగితే జలుబు, ఫ్లూ, ఇన్ఫెక్షన్స్ వచ్చే ప్రమాదం ఉంది. ఈ డ్రింక్స్ రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతాయి. ఇది డయాబెటిస్ రిస్క్‌ను పెంచుతుంది. ఫ్రూట్ జ్యూస్‌లకు బదులుగా.. ఫ్రెష్ పండ్లు తినండి.

స్వీట్స్.. స్వీట్స్ ఎక్కువగా తిండే.. ఇమ్యూనిటీ వీక్ అవుతుంది. దీని కారణంగా అనారోగ్యాల బారిన పడం అవకాశం ఉంది. శీతాకాలంలో స్వీట్స్ లిమిట్‌గానే తీసుకోవాలని నిపుణులు సూచిస్తారు. స్వీట్స్ ఎక్కువగా తిండే.. శరీరంలో ఇన్ఫ్లమేషన్ పెరుగుతుంది. దీని కారణంగా కీళ్ల నొప్పులు, ఒంటి నొప్పులు పెరుగుతాయి.

ఫ్రైడ్ ఫుడ్.. చలికాలంలో నూనెలో వేయించిన ఆహారం, జంక్ ఫుడ్ తినాలనే కోరిక ఎక్కువగా ఉంటుంది. కానీ ఇవి గుండెకు హాని చేస్తాయి. అనలే ఈ కాలంలో గుండె పోటు వచ్చే ఛాన్సెస్ 50 శాతం ఎక్కువగా ఉంటాయి. చలి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు రక్తం చిక్కబడుతుంది. శ్వాస నాళాలు కుదించుకుపోయినట్లే.. గుండెలోని రక్తనాళాలు కూడా ముడుచుకుపోతాయి. దీని కారణంగా గుండె సమస్యలు ఎక్కువవుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని డైట్ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటే మంచిది.

మీల్ మేకర్ తో బరువు తగ్గొచ్చు, ఇంకా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు

ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారం చాలా ముఖ్యం. బరువు తగ్గాలన్నా, కండరాలు పెరగాలన్నా.. ప్రొటీన్ చాలా అవసరం. ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని రోజూ తీసుకోవాలి. ఆరోగ్యకరమైన బరువును మెయింటైన్ చేయాలన్నా, కండలు పెంచాలన్న అందుకు తగ్గ పోషకాలు తీసుకోవాల్సిందే.

చికెన్ బ్రెస్ట్ తీసుకుంటే ఎన్ని పోషకాలు అందుతాయో సోయా చంక్స్ తీసుకోవడం వల్ల అన్ని పోషకాలు శరీరానికి అందుతాయి. బరువు తగ్గడానికి, తక్కువ బడ్జెట్ వెజిటేరియన్ డైట్ ప్లాన్ మాత్రమే సరిపోదు. సరైన స్థూల, విటమిన్లు, మినరల్స్ ఉన్న ఆహారాలు మాత్రమే ఫిట్‌నెస్ పొందడానికి మీకు సహాయపడతాయి. ప్రొటీన్ కండరాలను నిర్మించడంలోనే కాకుండా ఆకలిని తగ్గిస్తాయి. ఇది బరువు తగ్గడంలో సహాయపడుతుంది.

మీరు కండరాలను పెంచుకోవాలనుకుంటే, మీరు కొన్ని ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలి. పనీర్, టోఫు కాకుండా, ప్రొటీన్‌లో సమృద్ధిగా ఉండే మరొక పదార్థం సోయా చంక్స్. సోయా చంక్‌లు మార్కెట్‌లో సులువుగా లభిస్తాయి మరియు వాటిలో ప్రొటీన్లు కూడా చాలా ఎక్కువగా ఉంటాయి.

1. అధిక పోషకాహారం సోయా చంక్స్/ మీల్ మేకర్స్ శాఖాహార మాంసంగా పరిగణించబడటానికి అతిపెద్ద కారణం దానిలో ఉండే పోషక విలువ. సోయాలో బహుళఅసంతృప్త కొవ్వులు, ప్రొటీన్లు, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉన్నాయి. 100 గ్రాముల వండని సోయా చంక్స్‌లో 52 గ్రాముల ప్రొటీన్, 345 కేలరీలు, 0.5 గ్రాముల మొత్తం కొవ్వు, 33 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 13 గ్రాముల డైటరీ ఫైబర్ ఉంటాయి. ఇవి శరీరానికి అదనపు చక్కెరను ఇవ్వవు. సోడియం, కాల్షియం, ఐరన్ కూడా పుష్కలంగా ఉంటాయి.

2. కండరాలను నిర్మించడంలో సహాయపడుతుంది సోయా చంక్స్‌లో ప్రొటీన్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఎవరైనా దీన్ని తన ఆహారంలో చేర్చుకుంటే ప్రొటీన్ తీసుకోవడం పెరుగుతుంది. కండరాల నిర్మాణానికి పిండి పదార్థాలతో పాటు ప్రొటీన్ ఎంత ముఖ్యమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కండరాలను నిర్మించడంలో విరిగిన కండరాలను సరిచేయడంలో ప్రొటీన్ సహాయపడుతుంది.

3. బరువు తగ్గడంలో సహాయపడుతుంది ప్రొటీన్ తీసుకోవడం వల్ల మీకు ఆకలి తగ్గుతుంది. దీని వల్ల మీరు తక్కువ తింటారు. మీరు బరువు తగ్గడం ప్రారంభిస్తారు. సరైన మొత్తంలో ప్రొటీన్ తీసుకోవడం ద్వారా, కొవ్వు వేగంగా కరుగుతుంది. కండరాల కణాలు అభివృద్ధి చెందుతాయి. బాడీ బిల్డర్లు, అథ్లెట్లు ప్రొటీన్ కండర ద్రవ్యరాశిపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ఇది మీ శక్తిని సమయాన్ని కూడా పెంచుతుంది. శక్తిని సమయం పెరిగేకొద్దీ, ఎక్కువ కేలరీలు బర్న్ చేయబడతాయి. బరువు వేగంగా తగ్గుతుంది.

4. మెటబాలిజాన్ని మెరుగుపరుస్తుంది సోయా ప్రొటీన్ హైడ్రోలైసేట్లు నియంత్రణ హార్మోన్లు, వాటి గ్రాహకాలను ప్రభావితం చేయవచ్చు. శరీరంలోని లిపిడ్‌లను తగ్గించడానికి, శరీర కొవ్వును తగ్గించడంలో శరీర జీవక్రియను పెంచే ఈ యంత్రాంగాలు మరియు హార్మోన్లపై సోయా ప్రభావం చూపుతుంది. ఇది బరువు తగ్గడానికి దారితీస్తుంది.

5. గుండె సమస్యలను నివారిస్తుంది మారుతున్న నేటి జీవనశైలిలో గుండె సమస్య సర్వసాధారణంగా మారింది. అందువల్ల, ఎవరైనా వాటిని తీసుకుంటే, గుండె సమస్యలు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. 2015లో ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, సోయా చంక్స్ శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి గుండెను వ్యాధుల నుండి కాపాడుతుంది.

6. ఇతర ప్రయోజనాలు ఇది కాకుండా, సోయా చంక్స్ ఎముకలు, జుట్టు మరియు చర్మ ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. సోయా చంక్స్ ఆవయవాల చుట్టూ అదనపు కొవ్వు పేరుకుపోకుండా నిరోధిస్తుందని, ఇది బరువు తగ్గడానికి దారితీస్తుందని కూడా ఈ అధ్యయనంలో తేలింది. ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది కడుపు నిండుగా ఉంచడంలో సహాయపడుతుంది.

7. మీల్ మేకర్స్ ఎంత తీసుకోవాలి సోయాలో ఫైటోఈస్ట్రోజెన్లు ఉంటాయి. కాబట్టి పురుషులు దానిని తక్కువగా తీసుకోవాలని సలహా ఇస్తారు న్యూట్రిషనిస్టులు. కానీ చాలా అధ్యయనాలు సోయా పురుషులలో టెస్టోస్టెరాన్ ఉత్పత్తిని తగ్గిస్తుందని సూచించలేదు. పురుషులు 50 గ్రాముల వరకు సోయాబీన్ లేదా సోయా ఆహారాన్ని తీసుకోవచ్చని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు.

ఆ సమస్యలతో బాధపడుతున్నారా..? అయితే, బొప్పాయి నీళ్లను టై చేయండి.. వెంటనే పరిష్కారం



బొప్పాయి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. బొప్పాయి పండులో విటమిన్ సి పుష్కలంగా ఉంది. అందుకే బొప్పాయి డెంగ్యూకు దివ్యౌషధంగా పరిగణిస్తారు. బొప్పాయిలోని పోషకాలు డెంగ్యూ సమయంలో పడిపోయే ప్లేట్‌లెట్లను వేగంగా పెంచుతాయి. అందుకే చాలామంది బొప్పాయి, బొప్పాయి సలాడ్‌ను తింటుంటారు. అయితే, మీరు ఎప్పుడైనా బొప్పాయి నీళ్లు తాగారా? బొప్పాయి నీరు మన చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. మన రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బొప్పాయి నీటిని ఎలా తయారు చేయాలి..

బొప్పాయి నీరు ఆరోగ్య ప్రయోజనాలు..

బొప్పాయి మాదిరిగానే ఇందులోని నీటిలో కూడా యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. మీరు దీన్ని క్రమం తప్పకుండా, సరైన పరిమాణంలో తీసుకుంటే ఇది మీ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పొట్ట ఆరోగ్యంగా ఉంటే అనేక ఆరోగ్య సమస్యలు మన నుంచి దూరమవుతాయని నిపుణులు పేర్కొంటున్నారు.

బొప్పాయిలోని విటమిన్ సి మీ రోగనిరోధక వ్యవస్థ, చర్మం రెండింటికీ మేలు చేస్తుంది. దీన్ని ముఖానికి రాసుకుంటే డల్ నెస్ తొలగిపోయి చర్మం మెరుస్తుంది. అంతేకాకుండా, రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి రోజుకు కనీసం అర గ్లాసు బొప్పాయి నీటిని తాగవచ్చు.

బొప్పాయి నీటి తయారీ విధానం- వినియోగించే సమయం

సగం బొప్పాయి తీసుకుని దాని పై తొక్క, గింజలను తొలగించండి. శుభ్రం చేసిన బొప్పాయిని చిన్న ముక్కలుగా కోసి ఐదు నిమిషాలు నీళ్లలో ఉడకనివ్వాలి. తర్వాత గ్యాస్ ఆఫ్ చేసి చల్లారనివ్వాలి. ఇలా చేయడం వల్ల బొప్పాయి నీళ్లు తాగడానికి సిద్ధమవుతాయి. బొప్పాయి నీళ్లను సిద్ధం చేసి ఫ్రిజ్‌లో ఉంచి ఎప్పుడు కావాలంటే అప్పుడు తాగవచ్చు. ఇంకా.. మంచి నీళ్లలా అప్పుడప్పుడు కూడా తీసుకోవచ్చు.

మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నట్లయితే మీరు ఉదయాన్నే బొప్పాయి నీటిని తాగొచ్చు. ఖాళీ కడుపుతో ఈ నీటిని తాగితే శరీరంలోని చెడు కొవ్వు కరిగిపోతుంది. ఇంకా శరీరానికి బోలెడన్ని ప్రయోజనాలు కలుగుతాయి.

రక్తదానం ఎవరు చేయవచ్చు?.. ఎవరు చేయకూడదు?.. వైద్యులు ఏమంటున్నారు

రక్త దానం అనేది దరిదాపుగా ప్రాణ దానం లాంటిది. రోగ నివారణ గమ్యంగా పెట్టుకుని ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే పద్ధతిని రక్త దానం అంటారు. రక్తదానాన్ని మహాదానం అని చెప్పవచ్చు. ఎందుకంటే మనం ఇచ్చే రక్తం ఇంకొకర్ని ప్రాణాపాయం నుంచి రక్షిస్తుంది. అందుకే ఎవరైనా సరే రక్తదానం చేస్తే ఇంకొకరి ప్రాణాలను రక్షించిన వారమవుతారు. అయితే రక్తదానం ఎవరు చేయాలన్నా కొన్ని నియమాలు ఉంటాయి. వీటిని పరిశీలించాకే వైద్యులు దాతల నుంచి రక్తాన్ని సేకరిస్తారు. అసలు ఆ నియమాలు ఏమంటున్నాయంటే. మరో మాటలో చెప్పాలంటే, రక్తదానం యొక్క నియమాల గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు.

అలాంటి వారు రక్తాన్ని ఇవ్వకమ్మ: రక్తం లేదా ప్లాస్మా లేదా ప్లేటలెట్స్ దానం చేసేవారు ఆరోగ్యంగా ఉండాలి. దీని కోసం మీరు మంచి ఆరోగ్యంతో ఉండాలి. మీరు శారీరకంగా బలహీనంగా ఉండకూడదు. శరీరంలో రక్తం తక్కువ ఉండకూడదు. రక్తదానం చేయడానికి మీకు కనీసం 18 సంవత్సరాల వయస్సు ఉండాలి. రక్తదానం చేసే వ్యక్తి ఏదైనా తీవ్రమైన వ్యాధి లేదా రుగ్మతతో బాధపడకూడదు. ఇది కాకుండా, అతని బరువు 50 కిలోలు (పురుషుడు) ఉండాలి. రక్తదానం చేయాలనుకునే మహిళల బరువు 45 కిలోల కంటే ఎక్కువగా ఉండాలి మీకు ఏదైనా తీవ్రమైన వ్యాధి లేదా రక్త రుగ్మత ఉండకూడదు. ఆరోగ్యకరమైన భోజనం చేసిన తర్వాతే రక్తదానం చేయడానికి వెళ్లండి. కొవ్వు పదార్థాలు, జంక్ ఫుడ్స్, ఐస్ క్రీం, డ్రైస్, బర్గర్స్ వంటివి తిన్న తర్వాత రక్తదానం చేయడానికి వెళ్లకండి. రక్తదానం చేసే ముందు సరిపడా నీళ్లు తాగి వెళ్లాలి. మీరు ఏదైనా ఔషధం తీసుకుంటే, రక్తదానం చేసే ముందు దాని గురించి తెలియజేయాలి. మీరు ప్లేట్‌లెట్లను దానం చేయాల్సి వస్తే ,మీరు అస్పిరిన్ తీసుకుంటే దానం చేయడానికి రెండు రోజుల ముందు ఈ ఔషధాన్ని తీసుకోవడం ఆపండి. T- షర్టు లేదా పడులుగా ఉన్న బట్టలు ధరించి రక్తదానం చేసే ప్రదేశానికి వెళ్లండి, తద్వారా టాక్సా స్లీవ్ సులభంగా పైకి లేస్తుంది. రక్తదానం చేయడానికి, శరీరంలో కనీసం 12 గ్రాముల హిమోగ్లోబిన్ ఉండాలి. అదేవిధంగా ప్లేట్‌లెట్ కౌంట్ 1.5 లక్షలకు పైగా ఉండాలి. ఇది పురుషులు మరియు మహిళలు ఇద్దరికీ వర్తిస్తుంది

రక్తదానం శరీరానికి ఈ ప్రయోజనాలు : రక్తదానం చేసిన తరువాత, శరీరం రక్తం యొక్క లోపాన్ని పూర్తి చేసే పనిలో పాల్గొంటుంది. ఈ సమయంలో ఎక్కువ ఎర్ర రక్త కణాలు లేదా ఎర్ర రక్త కణాలు ఏర్పడతాయి. దీని కారణంగా మన ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఒక వ్యక్తి క్రమం తప్పకుండా రక్తదానం చేస్తే, అది శరీరంలో ఇనుము మొత్తాన్ని పెంచదు. కొన్ని రకాల క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రక్తదానం చేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. రక్తదానం శరీరంలో ఐరన్ సమతుల్యతను కాపాడుతుంది, ఇది మన గుండెపై మంచి ప్రభావాన్ని చూపుతుంది.

మీరు సంవత్సరానికి ఎన్ని సార్లు రక్తదానం చేయవచ్చు?

తరచుగా ప్రజలు తమ జీవితంలో ఒక్కసారే రక్తదానం చేస్తారని అనుకుంటారు, కానీ అది అలా కాదు. ఆరోగ్యవంతమైన వ్యక్తి సంవత్సరానికి 4 సార్లు లేదా ప్రతి 3 నెలల విరామం తర్వాత రక్తదానం చేయవచ్చు.

ఎవరు రక్తదానం చేయలేరు : శారీరకంగా బలహీనంగా ఉన్న లేదా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి రక్తదానం చేయలేరు. మీరు ఇటీవల మీ శరీరంపై పచ్చబొట్టు వేయించుకున్నట్లయితే లేదా ఏదైనా రకమైన వ్యాక్సిన్ తీసుకున్నట్లయితే, మీరు రక్తదానం చేయలేరు. మధుమేహ వ్యాధిగ్రస్తులు రక్తదానం చేయడం మానుకోవాలి. ఒక మహిళ తల్లిపాలు ఇస్తున్నట్లయితే, ఆమె కూడా రక్తదానం చేయకూడదు. 65 ఏళ్లు పైబడిన వారు, 18 ఏళ్ల లోపు వారు రక్తదానం చేయకూడదు. అధిక మొత్తంలో ఆల్కహాల్, ధూమపానం చేసేవారు కూడా రక్తదానం చేయకూడదు.

శీతాకాలంలో మెంతి కూర రోజూ తింటే బోలెడన్ని ప్రయోజనాలు



ఆకు కూరలు ఏవైనా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అలాంటి వాటిలో మెంతి కూర ఒకటి.. మెంతి కూర ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ మెంతి కూరను ముఖ్యంగా శీతాకాలంలో తింటే చాలామందిదని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. మెంతికూరను.. ఎన్నో రకాల ఆహార పదార్థాల్లో వినియోగిస్తారు. పూరీలు, పప్పులు, మొదలైన కూరగాయల్లో చేర్చి ఇష్టంతో ఆరగిస్తారు. ఇంకా మెంతి గింజలను కూడా తినడం వల్ల కలిగే ప్రయోజనాలు

బరువును తగ్గిస్తుంది: మెంతి ఆకులు శరీరానికి అనేక ప్రయోజనాలను చేకూరుస్తాయి. వాస్తవానికి చలికాలంలో బరువు పెరుగుతుందని చాలా మంది పేర్కొంటుంటారు. అటువంటి పరిస్థితిలో బరువును నియంత్రించడానికి, ఆహారంలో మెంతి ఆకులను చేర్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సిఫారసు చేస్తున్నారు. ఎందుకంటే మెంతి ఆకుల్లో పీచు ఎక్కువగా ఉంటుంది. ఇది చాలా కాలం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. దీని వల్ల కడుపు చాలా కాలం పాటు నిండుగా ఉంటుంది. ఎక్కువసేపు ఆకలిగా అనిపించదు. బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

రక్తంలో చక్కెరను నియంత్రిస్తుంది: మధుమేహ వ్యాధిగ్రస్తులు ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అటువంటి పరిస్థితిలో చలికాలంలో సాధారణంగా మధుమేహం ఉన్నవారిలో చక్కెర స్థాయి పెరుగుతుంది. దీన్ని నియంత్రించాలంటే మెంతికూరను ఖచ్చితంగా ఆహారంలో చేర్చుకోండి. ఇలా చేయడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుకోవచ్చు.

చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది: చలికాలంలో చర్మ సమస్యలు ఎక్కువ అవుతాయి. మెంతి ఆకులలో యాంటీ-ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మొటిమలను తొలగించడంలో సహాయపడతాయి. ఇంకా మెంతి ఆకులను పేస్ట్ లా చేసి ముఖానికి అప్లై చేసినా.. చాలా మంది. మెంతి కూర ప్యాక్.. మచ్చలను, టాన్ తొలగించడంలో సహాయపడుతుంది.

చలికాలం.. వెల్లుల్లి సాయం!

